జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 15, మార్చి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




## ముఖ్యమంత్రికి శ్రీనివాస కల్యాణ ఆహ్వానం

- ఆహ్వాన పత్రిక అందజేసిన టీటీడీ చైర్మన్, సభ్యులు, అధికారులు

**ఉండవల్లి, మహానాడు:**
తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఆధ్వ ర్యంలో అమరావతి ప్రాంతంలోని వెంకటపాలెంలో నిర్మించిన వెంకటేశ్వస్వామి దేవస్థానంలో 15న అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్న శ్రీనివాస కల్యాణానికి హాజరు కావాలంటూ శుక్రవారం ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడిని టీటీడీ చైర్మన్, బోర్డు సభ్యులు, టీటీడీ అధికారులు ఆహ్వానించారు. ముఖ్యమంత్రిని ఉండవల్లిలోని మిగతా.. 2లో

# జగన్‌కు డామేజీ.. బొత్సకు ఇమేజీ



- వైసీపీలో మారుతున్న సీన్
- జగన్ తాడేపల్లికి వచ్చేది రెండురోజులే
- బెంగలూరు నుంచే రాజకీయాలు
- బొత్సను చూసి నేర్చుకోమంటున్న సీనియర్లు
- కోటరీని కాదని బొత్సను కలుస్తున్న నాయకులు
- మండలిలో బొత్స వెనుకే ఎమ్మెల్సీలు
- వైసీపీలో బొత్సకు పెరుగుతున్న ఫాలోయింగ్
- బొత్సలే పోతే తేలిపోయేవాళ్లమంటున్న వైసీపీ ఎమ్మెల్సీలు
- తాడేపల్లిలో జగన్ వారానికి రెండు రోజులే



మహానాడు ఫోకస్

**(మార్తి సుబ్రహ్మణ్యం)**

ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత పార్ట్‌టైమర్‌గా మారిన వైసీపీ అధినేత జగన్ కంటే.. ఇప్పుడు మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణకే పార్టీలో ఇమేజ్ పెరుగుతోందా? జగన్ కోటరీ చుట్టూ తిరగడం ఇష్టం లేని నేతలు ఇప్పుడు బొత్స వద్దకు క్యూలు కడుతున్నారా? బొత్స మండలిలో లే పోతే తమ ప్రదర్శన దారుణంగా ఉండేదని వైసీపీ ఎమ్మెల్సీలు, సీనియర్లు భావిస్తున్నారా? ఆరుపదులు దాటి, గుండె ఆపరేషన్ చేయించుకున్న బొత్స ముందు, పనితీరు–రాజకీయ వ్యూహాల్లో.. యువకుడైన జగన్ తేలిపోతున్నారని వైసీపీ శ్రేణులు ఫీలవుతున్నారా? దానికి కారణం జగన్ ఎక్కువరోజులు ఏపీలో ఉండకపోవడమేనా?.. ఇదీ ఇప్పుడు వైసీపీ వర్గాల్లో హాట్‌టాపిక్.

11 స్థానాలకు పరిమితమైన వైసీపీని.. అధినేత జగన్ సమర్ధ వంతంగా నడిపించలేకపోతున్నారన్న అసంతృప్తి, ఆ పార్టీ శ్రేణుల్లో మొదలయింది. పార్టీని సజ్జల, వైవి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి, తలశిల రఘురామ్ దయాధర్మానికి వదిలేసి, తాను మాత్రం చుట్టంచూపైగా రాష్ట్రానికి వస్తున్న వైనం వైసీపీ క్షేత్రస్థాయి అభిమానులను రుచించడంలేదు. అఫుదే సమయంలో మండలి విపక్ష నేత బొత్స, క్రియాశీలకంగా వ్యవహరిస్తుండటంతో సహజంగానే ఆయన ఇమేజ్ పెరిగేందుకు కారణమవుతోంది. ఈ పరిణామాల ఫలితంగా జగన్ ఇమేజీ డామేజీ అయేందుకు దోహదపుడుతోందని పార్టీ సీనియర్లు విశ్లేషిస్తున్నారు.

కూటమి నిర్ణయాలను ఎండగట్టి వాటిని ప్రజలకు తెలిపే వేదిక అయిన అసెంబ్లీ నుంచి, జగన్ పారిపోవడాన్ని వైసీపీ శ్రేణులు సమర్ధించలేకపోతున్నారు. అదే శాసనమండలిలో విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న తీరు, పార్టీలో ఆయన ఇమేజ్ పెంచుతోంది. బొత్స అడిగిన ప్రశ్నలకు మంత్రులు సరైన సమాధానాలివ్వడం లేదని, అదే బొత్స అసెంబ్లీలో పార్టీ నేతగా ఉంటే, పరిస్థితి మరోలా ఉండేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

విజయసాయిరెడ్డి పార్టీ నుంచి నిష్క్రమించిన తర్వాత.. కోటరీ పెత్తనంతో విసిగివేసారిన నాయకులు, ఇప్పుడు బొత్స చుట్టూ తిరుగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. అధికారం పోయినప్పటికీ, ఇప్పటికీ బొత్స చెప్పిన పనులు అధికారులు చే స్తున్న క్రమంలో, వైసీపీ నేతలు ఆయనను ఆశ్రయిస్తుండటం గమనార్హం. దీనితో వైసీపీలో బొత్స ఇమేజ్ రోజురోజుకూ పెరుగుతున్నట్లు స్పష్టమవుతోంది. ఇటీవల బొత్స తిరుమల వెళ్లినప్పుడు.. ఆయనతో వచ్చిన రెండు డజన్ల మందికి కూడా దర్శనాలు అనుమతించిన వైనం, మీడియాలో మిగతా.. 2లో

## బీజేపీ నేతలతో రేవంత్ రెడ్డి రహస్య సమావేశాలా? సిగ్గు.. సిగ్గు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అధికారిక సమావేశాలు నిర్వ హించాలి కానీ ఈ చీకటి మీటింగులు పెట్టడమేంటి ? ఇలాంటి దిక్కుమాలిన చిల్లర రాజకీయం తెలంగాణ నేలపై ఇంతవరకు ఎప్పుడూ లేదు. ఓవైపు బయటకు బీజేపీ నేతలతో కుస్తీపడు తున్నట్టు ఫోజులు కొట్టి, దొంగచాటుగా దోస్తీ చేసే ఈ నీచ సంస్కృతికి తెరలేపడం అత్యంత దుర్మార్గం.

ఏం గూడుపుఠాణి చేయడానికి ఈ తెరచాటు సమావేశాలు నిర్వహిస్తున్నారో ముఖ్యమంత్రికి దమ్ముంటే బయటపెట్టాలి.పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, గురుకులాల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా ఒక్క సమీక్ష నిర్వహించే సమయం లేని సీఎంకు, ఈ రహస్య సమావేశాలకు మాత్రం టైమ్ దొరకడం క్షమించలేని ద్రోహం కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులున్నారని రంకెలు వేసే రాహుల్ గాంధీకి, బీజేపీ ఎమ్మెల్యే మిగతా.. 2లో



- పర్యటనల సంఖ్య పెరగాలి
- 3 పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయం చేసుకోవాలి
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతలతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్

## ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాలపై ఫోకస్ పెట్టాలి

**అమరావతి, మహానాడు:**
అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం... పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని...జిల్లాల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు తప్పని సరిగా పర్యటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మిగతా.. 2లో

## నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టాం

- ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని నిలబెట్టాం
- పార్టీ పెట్టాలంటే బాబాయిని చంపించి ఉండాలా?
- ఓట్ల కోసం వచ్చిన వాడిని కాదు
- మీ అందరినీ గుండెల్లో పెట్టుకున్నా
- మీరే నా కుటుంబం
- పిఠాపురం జయకేతనం సభలో జనసేన దళపతి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భావోద్వేగ ప్రసంగం




**పిఠాపురం,మహానాడు:**
పార్టీ పెట్టాలంటే నాన్న సీఎం అయ్యుండాలా? బాబాయిని చంపించి ఉండాలా? అలా అని ఎక్కడా రాసి లేదు కదా? అంటూ ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ వైసీపీ అధినేత జగన్‌పై విరుచుకుపడ్డారు. పిఠాపురం నియోజకవర్గంలో నిర్వహించిన పార్టీ వ్యవస్థాపక దినోత్సవానికి హాజరైన లక్షలాది మంది జనసేన సైనికులలో పవన్ కల్యాణ్ ఉత్సాహం నింపే ప్రసంగం మిగతా.. 8లో

# ఉగాది తర్వాత 5వేల మందికి ఇళ్ల పట్టాలు!

- మంగళగిరిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించాం
- స్వర్ణకారులను ఆదుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం
- మంగళగిరిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం
- యర్రబాలెంలో ఆధునీకరించిన శ్రీ భగవాన్ మహవీర్ గోశాలను ప్రారంభించిన మంత్రి లోకేష్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**మంగళగిరి, మహానాడు:**
మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించామని, 100 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామంలో ఆధునీకరించిన శ్రీ భగవాన్ మహవీర్ గోశాలను, నూతన సముదాయాలను మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు. శ్రీ భగవాన్ మహవీర్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపాలమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడారు. జైన్ సోదరులు యర్రబాలెం గ్రామంలో గత 25 ఏళ్లుగా గోశాల నిర్వహిస్తున్నారు. రెండు ఆవులతో మొదలైన గోశాల 450 ఆవులకు చేరింది. వారికి అండగా నిలబడేందుకు, వారిని ప్రోత్సహించేందుకు, వారు మిగతా.. 2లో





03

వైఎస్ తండ్రి కాకపోయి ఉంటే... జగన్ కౌన్సిలర్‌గా కూడా పనికిరారు!



08

కేసీఆర్ హత్యకు రేవంత్ కుట్ర?



06

పవన్ విజయానికి తానే కారణమని ఎవరైనా అనుకుంటే అది వారి ఖర్మ



## మా రాష్ట్ర సిఫార్సు లేఖలు పట్టించుకోవడం లేదు

- ఎంపీ రఘునందన్ రావు

**తిరుమల, మహానాడు:**
తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను పట్టించుకోవడం లేదని ఎంపీ రఘునందన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలలో మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలకు టీటీడీ అనుమతి ఇచ్చేది. కానీ ఇప్పుడు కేవలం ఏపీ ప్రజాప్రతినిధుల సిఫార్సులను మాత్రమే టీటీడీ పరిగణలోకి తీసుకుంటుంది. ఇది చాలా బాధాకరమైన విషయం.. దీనిపై టీటీడీ మరోసారి ఆలోచన చేయాలని ఆయన కోరారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 15, మార్చి 2025 ‖



# ముఖ్యమంత్రికి శ్రీనివాస కల్యాణ ఆహ్వానం

మొదటి పేజీ తరువాయి..

నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులు ఎం.ఎస్.రాజు, తదితరులు, టీటీడీ ఈవో, జేఈవో మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రికి టీటీడీ చైర్మన్ శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. శ్రీనివాస కల్యాణం ఆహ్వానపత్రికను అందుకున్న ముఖ్యమంత్రి కార్యక్రమానికి హాజరవు తానని తెలిపారు. శ్రీనివాస కల్యాణానికి సంబం ధించిన అన్ని ఏర్పాట్లను పరిశీలించామని, నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ముఖ్యమంత్రికి టీటీడీ చైర్మన్, సభ్యులు, అధికారులు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవా లని సీఎం సూచించారు.



విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌ను సినీ నటుడు రాజేంద్రప్రసాద్ ఉండవల్లి నివాసంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

# జగన్‌కు డామేజీ.. బొత్సకు ఇమేజీ

మొదటి పేజీ తరువాయి..

చర్చనీయాం శంగా మారిన విషయం తెలిసిందే.

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి అమరావతిలోనో, సొంత నియోజకవర్గంలోనో ఉండబుద్ధి కావడం లేదు. ఆయన ఉన్నంత సేపు నిప్పుల మీద ఉన్నట్లుగా ఉండి, సందు దొరకగానే బెంగళూరు ఫ్లైట్ ఎక్కేస్తున్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం కోసం వచ్చిన ఆయన తర్వాత ఒక్క రోజు ఉండి మళ్లీ బెంగళూరు వెళ్లిపోయారు. బెంగళూరులో పార్టీ కార్యకర్తలకు..నేతలకు అందుబాటులో ఉండరు. అత్యంత ముఖ్య నేతల్ని మాత్రమే పిలిపించుకుని మాట్లాడుతున్నారు. తెర వెనుక రాజకీయాలకు బెంగళూరు కేంద్రంగా మార్చుకున్నారు.

ఓ వైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నా సరే.. జగన్ ఏ మాత్రం పట్టనట్లుగా వెళ్లిపోయారు. అనర్హతా వేటు పడకుండా ఉండేందుకు అటెండెన్స్ కోసం అన్నట్లుగా గవర్నర్ ప్రసంగానికి హాజరయ్యారు. పార్టీ ఎమ్మెల్యేలను తీసుకెళ్లారు. తర్వాత ఆ పని కూడా చేయడం లేదు. అసెంబ్లీలో గత ప్రభుత్వ నిర్వాకాలను ప్రస్తుత ప్రభుత్వం ప్రజల ముందు పెడుతున్నా, స్పందించే వారు ఉండటం లేదు. జగన్ మోహన్ రెడ్డి కూడా ఎవరేమనుకుంటే నాకేంటి అనుకుని వెళ్లిపోతున్నారు.

మండలిలో బొత్స అండ్ టీం పోరాడుతోంది. వారికి నైతిక మద్దతు ఇచ్చేందుకు కూడా జగన్ సిద్ధంగా లేరు. పోరాడుతున్న వారికి ప్రోత్సాహం ఇచ్చేందుకు దిశానిర్దేశం చేసేందుకు కూడా జగన్ ఏ మాత్రం ఆసక్తి చూపించడం లేదు. పరిస్థితి చూస్తుంటే.. ప్రజల్ని జగన్ ఇంకా తేలికగా తీసుకుంటున్నారని.. కూటమిపై కోపం వస్తే తనకే ఓటు వేస్తారని..తాను కష్టపడాల్సిన అవసరం లేదని అనుకుంటున్నారు. ఇంతకు ముందు మూడు, నాలుగు రోజులు అయినా తాడేపల్లిలో ఉండేవారు. ఇప్పుడు ఏదైనా సందర్భం వస్తేనే వస్తున్నారు. రెండు రోజులు ఉంటున్నారు.

కాగా పార్టీ అధినేత జగన్ సంఖ్యాబలం పట్టించుకోకుండా అసెంబ్లీకి వస్తే, తమకూ నైతిక స్థైర్యం వస్తుందని వైసీపీ ఎమ్మెల్సీలు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం మండలి ప్రతిపక్షనేత బొత్స ఒక్కరే కూటమి సర్కారుపై పోరాడుతున్నారని, ఆయన లేకపోతే తమ పార్టీ తేలిపోయేదని అంగీకరిస్తున్నారు.

కొన్ని అంశాలపై బొత్స అడిగిన ప్రశ్నలకు మంత్రులు కూడా సమాధానం ఇవ్వలేకపోతున్నారి గుర్తు చేస్తున్నారు. కూటమిని మిగిలిన వారిలా బూతులు తిట్టకుండా, పార్లమెంటరీ భాష వాడుతూ సద్విమర్శలు చేస్తున్న బొత్స తీరును అటు పార్టీ శ్రేణులు-ప్రజలు కూడా మెచ్చుకుంటున్నారని విశ్లేషిస్తున్నారు.


ఈ నేపథ్యంలో అటు జగన్ కూడా అసెంబ్లీకి వస్తే.. తమకు మరింత నైతిక స్థైర్యం వస్తుందని చెబుతున్నారు. ‘ అయినా ఇంత చిన్న వయసులో జనంలో ఉండకుండా, అసెంబ్లీకి రాకుండా, పార్టీ ఆఫీసులో క్యాడర్‌కు అందుబాటులో ఉండకుండా బెంళూరులో ఉండటం ఏమిటో అర్థం కాదు. అక్కడ మా సార్ ఏం చేస్తారో కూడా తెలియదు. జనంలో ఉంటే పార్టీ విస్తరిస్తుంది కదా? అదే బొత్సను చూడండి. 60 ఏళ్లు దాటినా కూడా ఎంత ఉత్సాహంగా తిరుగుతున్నారో? గుండె ఆపరేషన్ చేయించుకున్నప్పటికీ విజయనగరం, విశాఖ, అమరావతి చుట్టూ తెగ తిరుగుతున్నారు. కనీసం జగన్ గారు ఆయనను చూసి నేర్చుకోకపోతే ఎలా? సభా వ్యవహారాలు, వ్యూహచరనలో బొత్స దగ్గర మా సార్ ట్రైనింగ్ అవ్వాలి. సీనియర్ల దగ్గర తెలియని విషయాలు నేర్చుకుంటే తప్పేమిటి? అన్నేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు సీనియర్లతో చర్చించడం లేదా?” అని ఓ సీనియర్ వైసీపీ ఎమ్మెల్సీ వ్యాఖ్యానించారు. ఇంత సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న తమను కూడా జగన్ సలహా అడగరని ఆ పెద్దాయన వాపోయారు.

ప్రస్తుతం వైసీపీలో జరుగుతున్న పరిణామాలు, ఎమ్మెల్యే-ఎమ్మెల్సీల వ్యాఖ్యలు, నాయకుల వైఖరి బట్టి.. పార్టీ అధ్యక్షుడు జగన్ కంటే, శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణే సమర్థవంతంగా పనిచేస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నాయకులు-కార్యకర్తలకు అందుబాటులో ఉండే అంశం నుంచి, మండ లిలో సహచరులతో కలసి వ్యూహరచన చే యడం, ప్రభుత్వాన్ని తగిన సమాచారంతో ఉక్కిరిబిక్కిరి చేయడంలో జగన్ కంటే బొత్స బెటరన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

విజయసాయి పార్టీ నుంచి నిష్క్రమించిన తర్వాత..జగన్ కోటరీ వద్దకు వెళ్లడం ఇష్టం లేని సీనియర్లు బొత్స వద్దకే ఎక్కువ వెళుతుండటం బట్టి, పార్టీ నేతలు జగన్ కంటే బొత్సను కలిసేందుకే ఇష్టపడుతున్నట్లు స్పష్టమవుతోంది. బొత్స తన వద్దకు వచ్చిన సమస్యలు తెచ్చిన అంశాలకు సంబంధించిన శాఖ అధికారులతో నేరుగా మాట్లాడుతున్నారు. ఇది పార్టీ నాయకులకు సంతృప్తి కలిగిస్తోంది. అదే జగన్ వద్దకు వెళ్లి సమస్య చెప్పుకోవాలంటే, బయట నలుగురు గణాచారులను దాటాల్సి ఉంటుందని వ్యాఖ్యానిస్తున్నారు.

# ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాలపై ఫోకస్ పెట్టాలి

మొదటి పేజీ తరువాయి..



ఆదేశించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం మాట్లాడుతూ అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహిం చాలని, జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్?లు ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలని సూచిం చారు. సీఎం ఇంకా ఏమన్నారంటే.. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు. ఇన్?ఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలి.. పర్యటనల సంఖ్య పెరగాలి. కార్యకర్తలు నాయకులతో మమేకమవ్వడం తోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలి. ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదు. వైసీపీకి ఓటేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదు. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ సంబంధాలు వేరు వైసీపీ వారిని దరిచేరనివ్వొద్దు. నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తు న్నారు. త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివ రాలను పదవుల కోసం అందించాలి. పదవులు రాలేదని అనుకోవద్దు.. అవకాశాలు కల్పిస్తాం.. పదవులు పొందినవారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడు కూడా హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోద యోగ్యమైన పాలన అందించాలి. సోలార్ విద్యుత్?ను ప్రోత్సహించాలి. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. నియోజకవర్గాల్లో సమస్యలపై ఎమ్మెల్యేలు, ఎంపీలు దృష్టిపెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను, సమన్వయం చేసుకుంటూ ప్రజా ప్రతినిధులు ముందుకెళ్లాలి.

## బీజేపీ నేతలతో రేవంత్ రెడ్డి రహస్య సమావేశాలా? సిగ్గు.. సిగ్గు

మొదటి పేజీ తరువాయి..

రాజాసింగ్ వ్యాఖ్యలతో దొరికిపోయిన రేవంత్ రెడ్డిపై చర్య తీసుకునే ధైర్యం ఉన్నదా? అట్టర్ ఫ్లాప్ ముఖ్యమంత్రిగా ముద్రపడి, ఇక ఏ క్షణంలోనైనా తన సీఎం కుర్చీ చేజారే సూచనలు కనిపించడం వల్లే చీఫ్ మినిస్టర్ బీజేపీతో ఈ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నట్టు స్పష్టమవుతోంది.ఏడాదిన్నరలోనే రాష్ట్రాన్ని ఆగంచేసి, డర్టీ పాలిటిక్స్ చేస్తున్న ఈ రాబందు రాజకీయాలను తెలంగాణ సమాజం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సహించదు. రెండు ఢిల్లీపార్టీలకు కర్రుగాల్చి వాతపెడ్తది.

# ఉగాది తర్వాత 5వేల మందికి ఇళ్ల పట్టాలు!

మొదటి పేజీ తరువాయి..

చేస్తున్న మంచి కార్యక్రమాలను చూసేందుకు నేను, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఇక్కడకు వచ్చాం. జైన్ సోదరులు చేస్తున్న కార్యక్రమాలు చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మంగళగిరిలో ఆవులన్నీ రోడ్లపై తిరిగే పరిస్థితి. దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగాయి. ఓ వైపు శ్రీ భగవాన్ మహవీర్ గోశాల, మరోవైపు లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం





ఆధ్వర్యంలో కూడా గోశాలను తిరిగి ప్రారంభించి, మంగళగిరి పట్టణంలో ఆవులు వీధుల్లో తిరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. గోశాలలు పెడితే బాగుంటుందనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.

### మంగళగిరిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

మంగళగిరి నియోజవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల సమయంలో కోరాను. అప్పుడే అభివృద్ధికి అవకాశం ఉంటుందని చెప్పాను. ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మంగళగిరిలో నాకు మెజార్టీ ఇచ్చారు. రాష్ట్రస్థాయిలో మూడో అత్యధిక మెజార్టీ సాధించాను. ప్రజలు నన్ను దీవించారు. నా గౌరవం నిలబెట్టారు. వారికి నేను రుణపడి ఉంటాను. మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది.

### మొదటి విడతలో 5వేల మందికి ఇళ్ల పట్టాలు అందిస్తాం

ప్రభుత్వ, కొండ పోరంబోకు, చెరువు, రైల్వే భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి ఇంటిపట్టాల కోసం ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. గురువారం మొదటి పట్టా ఇప్పటంలో జనరేట్ అయింది. మొదటి విడతలో సుమారుగా 5వేల మందికి ఉగాది తర్వాత ఇళ్ల పట్టాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. రెండో విడత, మూడో విడతలో మిగిలిన ఇళ్ల పట్టాలు అందిస్తాం. కాలువలు, అటవీ భూముల్లో ఇళ్ల పట్టాలకు కొంత సమయం పడుతుందని ఆనాడే చెప్పాను.

కేంద్రమంత్రి పెమ్మసాని సహకారంతో రైల్వే మంత్రిని కలిసి రైల్వే భూములు క్రమబద్ధీకరించాలని కోరినప్పుడు సానుకూలంగా స్పందిం చారు. ఇందుకు పెమ్మసాని కృషి ఎంతో ఉంది. నిడమర్రు గేటువద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి విషయంలో కూడా పెమ్మసాని చొరవ తీసుకున్నారు. త్వరలో పనులు ప్రారంభించబోతున్నాం. ఇళ్ల పట్టాల విషయంలో మహానాడు ప్రాంతంలో రీటైనింగ్ వాల్ నిర్మించాలని ప్రజలు కోరారు. ఇప్పటికే నిధులు కేటాయించాం. డిజైన్ పనులు జరుగుతున్నాయి. 4 లైన్ల రోడ్డు కూడా నిర్మిస్తాం.

### నియోజకవర్గంలో 100 అభివృద్ధి కార్యక్రమాలు

పార్కులు, చెరువులు, శ్మశానాలు, కమ్యూనిటీ భవనాలు, రైతు బజార్లు, బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి.. ఇలా దాదాపు 100 అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అన్ని డిజైన్లు పూర్తయ్యాయి. టెండర్ దశకు వచ్చాయి. ఏప్రిల్, మే మాసంలో పూర్తిచేసి భూగర్భ డ్రైనేజీ, అండర్





వాటర్ పైప్ లైన్, గ్యాస్, పవర్ కూడా ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఏపీలో ఎన్నడూ జరగనివిధంగా పనులు చేస్తాం.

### స్వర్ణకారులను ఆదుకుంటాం

మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ఏర్పాటుచేస్తాం. భూములు కూడా పరిశీలించాం. డిజైన్ వర్క్ జరుగుతోంది. స్వర్ణకారులను ఆదుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. వారికోసం కార్పొరేషన్ ఏర్పాటుచేశాం. ఈ బడ్జెట్ లో నిధులు కూడా కేటాయించారు. స్వర్ణకారులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. పట్టాలు అందించిన తర్వాత ఇళ్లు లేని వారికి జీప్లస్-3 విధానంలో ఇళు నిర్మించి ఇవ్వాలని చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

కేంద్రంలో మోడీ, కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పవనన్న, నేను కలిసికట్టుగా మంగళగిరి అభివృద్ధి కోసం కష్టపడతాం. ప్రజలకు ఇచ్చిన హామీలను పద్ధతిప్రకారం నెరవేరుస్తాం. ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్న చోట సొంత నిధులు ఇచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నాం.

### మంగళగిరిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం

మంగళగిరిలో ట్రాఫిక్ సమస్యను 8 నుంచి 12 నెలల్లో పరిష్కరిస్తాం. సీడ్ యాక్సిస్ రోడ్డు పూర్తిచేసిన తర్వాత ఈ-11, ఈ-13, వెస్ట్రన్ బైపాస్‌ను జాతీయ రహదారికి అనుసంధానిస్తాం. సీతానగరంలో రీటైనింగ్ వాల్, 4 లైన్ల రోడ్డు నిర్మిస్తాం. కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని ట్రాఫిక్ మేనేజ్ మెంట్ డిజైన్ రూపొందిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ ప్రసాదం కార్యక్రమం కింద మంగళగిరిలో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాలను అభివృద్ధి చేస్తాం. మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వారణాసిని స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తాం. ప్రస్తుతం ప్రణాళిక దశలో ఉన్నాం. రోడ్లు, వసతి సౌకర్యం కల్పించడంతో పాటు ఆడిటోరియం నిర్మిస్తాం.

### కక్షసాధింపులు ఉండవు

కూటమి ప్రభుత్వంలో కక్షసాధింపులకు పాల్పడటం లేదు. చట్టాలను ఉల్లంఘించిన వారిపైనే చర్యలు తీసుకుంటాం. తప్పుచేసిన వారిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. వీసీల నియామకంలో పారదర్శకంగా వ్యవహరించాం. గతంలో తప్పుచేసిన వీసీలను వదిలిపెట్టం. గత వైసీపీ ప్రభుత్వం అమరావతిని సర్వనాశనం చేసింది. డీవాటరింగ్ కే మాకు సమయం పట్టింది. అమరావతిలో పనులకు సంబంధించి టెండర్లు



పూర్తయ్యాయి. ఏప్రిల్ లో పనులు ప్రారంభిస్తాం.

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు దుగ్గిరాల కోల్డ్ స్టోరేజీలో పసుపు దగ్ధంతో రైతులకు రూ.40 కోట్ల నష్టం కలిగింది. వచ్చే రెండు వారాల్లో పసుపు రైతులకు పరిహారం అందిస్తామన్నారు. ఎయిమ్స్ ఆసుపత్రి సామర్థ్యాన్ని 60శాతం నుంచి 100 శాతానికి పెంచుతామని చెప్పారు.

### జైనులకు అండగా నిలబడతాం: మంత్రి లోకేష్

అంతకుముందు గోశాల నిర్వాహకులు ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. గోసేవ చేస్తే దేవుడికి సేవచేసినట్లే. కనిపించే దైవం గోమాత. గోసంరక్షణ అనేది మనందరి బాధ్యత. నేను మంత్రి అయిన తర్వాత మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గోశాలను తిరిగి ప్రారంభించాం. ఆవు పాలు చాలా ఆరోగ్యకరం. శ్రీ భగవాన్ మహవీర్ గోశాల ఆధ్వర్యంలో మరో రెండు గోశాలలను ప్రారంభించడం ఆనందంగా ఉంది. అందరం కలిసికట్టుగా గోసంరక్షణకు కృషిచేద్దామని చెప్పడం చాలా మంచి మాట. దానిని ఆచరణలో పెట్టడం అభినందనీయం. కూటమి ప్రభుత్వంలో గోసంరక్షణకు కృషిచేస్తున్నాం.

గోకులం, గోశాలలను పెద్దఎత్తున ఏర్పాటుచేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం జైనులకు అండగా నిలబడుతుంది. మీరు అద్భుతమైన సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సేవ మీ రక్తంలోనే ఉంది. మీకు అండగా నిలబడాల్సిన బాధ్యత తమపై ఉందని, జైనులకు ఏ సమస్యలున్నా పరిష్కరిస్తామని మంత్రి చెప్పారు. కార్యక్రమం అనంతరం మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.


డిజిటల్ న్యూస్ పేపర్

శనివారం 15, మార్చి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



జనం గుండె చప్పుడు

# మహానాడు

03

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 15, మార్చి 2025

## 9 మంది డాక్టర్లకు డీసీహెచ్‌ఎస్‌లుగా పదోన్నతి

- అర్హులైన 85 మంది వైద్యులలో 50 మందికి నిరాకరణ
- వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆందోళన
- పరిస్థితిని చక్కదిద్దే చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులకు మంత్రి ఆదేశం



అమరావతి, మహానాడు: జిల్లా స్థాయిలో ఏర్పడిన జిల్లా ఆరోగ్యసేవల సమన్వయకర్తల(డీసీహెచ్ఎస్)పోస్టులకు శుక్రవారం చేపట్టిన భర్తీ ప్రక్రియలో తొమ్మిది మంది ప్రభుత్వ డాక్టర్లు పదోన్నతి పొందారు. ప్రస్తుతం ఆరు డిసిహెచ్ఎస్ పోస్టులు ఖాళీగా ఉండగా, త్వరలో మరో రెండు ఖాళీలు ఏర్పడనున్నాయి. వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ తొమ్మిది మందికి డిసిహెచ్ లుగా పదోన్నతులను శుక్రవారం ఆమోదించారు. జిల్లా స్థాయిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు(సిహెచ్‌సిలు), జిల్లా, ఏరియా ఆసుపత్రుల పనితీరును జిల్లా ఆరోగ్యసేవల సమన్వయకర్తలు పర్యవేక్షిస్తారు. సెకండరీ హెల్త్ డైరెక్టర్ కింద పనిచేసే సిహెచ్‌సి, జిల్లా, ఏరియా ఆసుపత్రులు మొత్తం 224 ఉన్నాయి. సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (సీఎస్ఎస్) హోదాలో మూడేళ్ల పాటు సేవలందించి, పదవీ విరమణకు ముందు రెండేళ్ల సర్వీస్ మిగిలి ఉన్న వైద్యులు డీసీహెచ్ఎస్‌గా పదోన్నతికి అర్హులవుతారు. ప్రస్తుతం శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల డీసీహెచ్ఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో త్వరలో ఖాళీలేర్పడతాయిద. పదోన్నతికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించిన వైద్య, ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్, పదోన్నతికి అర్హులైన 85 మంది అభ్యర్థులలో 50 మంది డీసీహెచ్ఎస్‌గా పదోన్నతికి నిరాకరించినట్టు గమనించారు. అర్హత కలిగిన వైద్యులలో 59% మంది పదోన్నతికి ఇష్టపడకపోవడం పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల చేపట్టిన పదోన్నతుల ప్రక్రియలో 33% మంది అర్హత కలిగిన వైద్యులు ప్రొఫెసర్లుగా పదోన్నతికి నిరాకరించిన నేపథ్యంలో తాజాగా డీసీహెచ్ ఎస్‌గా పదోన్నతికి నిరాకరించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

సెకండరీ, టెర్షియరీ హెల్త్‌కేర్‌లో పనిచేసే ప్రభుత్వ వైద్యులు పదోన్నతులను తిరస్కరించడానికి గల కారణాలు, సాధ్యమయ్యే పరిష్కార చర్యలను క్షుణ్ణంగా సమీక్షించాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులందచేసిన సమాచారం ప్రకారం, చాలా మంది ప్రభుత్వ వైద్యులు తమకు నచ్చిన ప్రదేశాలలో మాత్రమే పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నారని తెలుస్తోంది. తమకు నచ్చిన ప్రదేశాలలో పోస్టింగ్స్ రాకపోవటంతో పదోన్నతికి ఇష్టపడని పరిస్థితికి దారితీస్తోంది. ఫలితంగా... పదోన్నతికి అర్హులైన వైద్యులు తమకు నచ్చిన ప్రదేశంలో పోస్టింగ్ పొందే వరకు అదే విధంగా తిరస్కరిస్తున్నారని ఉన్నతాధికారులు మంత్రికి సమర్పించిన నివేదికలో తెలిపారు. ఈ పరిస్థితిని నిశితంగా పరిశీలించి అవసరమైన పరిష్కార చర్యలు చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు.

## హరీష్ రావుకు హైడ్రా బాధితుల ఆత్మీయ శుభాకాంక్షలు

హైదరాబాద్, మహానాడు: హెూలీ పండుగ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావుకు హైదర్షాకోట్ డ్రీమ్ హెూమ్ కాలనీవాసులు శుక్రవారం ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల హైడ్రా కూల్చివేతలతో తీవ్ర ఆందోళనకు గురై కన్నీరుమున్నీరైన తమకు హరీష్ రావు ధైర్యం చెప్పి



అండగా నిలిచారని కాలనీ ప్రజలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. హైడ్రా కూల్చివేతలతో సొంత ఇళ్లను కోల్పోయే పరిస్థితి ఏర్పడడంతో తీవ్ర మనోవేదనకు గురైన వారు ఐదు నెలల క్రితం తెలంగాణ భవానికి వచ్చి తమ గోడును వెళ్లబోశారు.

ఆ సమయంలో హరీష్ రావు.. వారి సమస్యను అర్థం చేసుకొని కాలనీకి స్వయంగా వచ్చి హైడ్రా చర్యలను అడ్డుకున్నారు. బాధితుల తరపున కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాన్ని నిలదీశారు.

"తాము ఆపదలో ఉన్నప్పుడు హరీష్ రావు మానవీయ దృక్పథంతో స్పందించి తమకు అండగా నిలిచారు. ఈ సాయం తాము ఎప్పటికీ మరిచిపోలేం," అని కాలనీవాసులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ, హరీష్ రావు తమ సేవాతత్పరతతో తమ గుండెల్లో నిలిచిపోయారని, హెూలీ పండుగ సందర్భంగా ఆయనకు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే హరీష్ రావు.. సమాజంలో ఆనందం నింపుతూ ప్రజల హృదయాల్లో నిలుస్తారని, ఆయనకు ఈ పండుగ వేళ మరింత శక్తి చేకూరాలని కాలనీ వాసులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు వారికి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ప్రజలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా, ఆపద వచ్చినా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని భరోసా ఇచ్చారు.

హరీష్ రావుతో పాటు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి ఉన్నారు.

## వైఎస్ తండ్రి కాకపోయి ఉంటే... జగన్ కౌన్సిలర్‌గా కూడా పనికిరారు!

- సామాన్యుడి కోసం ఎంతవరకైనా తెగించేతత్వం పవన్ సొంతం
- రాజకీయానికి కొత్త నిర్వచనం చెప్పిన వ్యక్తి జనసేనాని
- కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు, రూపకల్పనకు కారకులు పవన్ కళ్యాణ్
- ప్రపంచ చరిత్రలోనే 100 శాతం స్ట్రైకింగ్ రేటు సాధించిన ఏకైక పార్టీ జనసేన
- ఎత్తిన జెండాను దించకూడదన్న నిఖార్సైన వాదం..
- సమయస్ఫూర్తి, అంకితభావం..
- అలుపెరగని పోరాటాలు, సమయోచిత నిర్ణయాలు.. ఇవన్నీ పవన్ లక్షణాలు
- పీఎం నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఏపీలో సువర్ణాధ్యాయం
- జనసేన ఆవిర్భావ సభలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



పిఠాపురం, మహానాడు:
పేదవాడి కంట కన్నీరు తుడవడమే లక్ష్యంగా రాజకీయాలు ప్రారంభించి, ఏపీ రాజకీయాల్లో ప్రత్యేక ఒరవడిని సృష్టించిన గొప్పనాయకుడు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం కాకినాడ జిల్లా పిఠాపురం సమీపంలోని చిత్రాడలో అట్టహాసంగా నిర్వహించిన జనసేన 12వ ఆవిర్భావ జయకేతనం సభలో మంత్రి దుర్గేష్ కీలకోపన్యాసం చేశారు. తన ప్రసంగంతో ఆద్యంతం సభికులను అలరించారు. పదునైన మాటలతో పవన్‌తో పాటు జనసైనికులను ఉత్తేజపరిచారు. జనసేన ప్రస్థానం, పవన్ కల్యాణ్ ఎదిగిన తీరును స్పష్టంగా వివరించారు. అదే విధంగా గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వ వ్యవహార శైలి, గత ప్రభుత్వ నేతల తీరును ఘాటుగా ఎండగట్టారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పవన్ కల్యాణ్ దిశానిర్దేశంలో ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తాను శాసన సభ్యుడిగా, మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తుండటానికి కారణం పవన్ కల్యాణ్ వాత్సల్యమని ఈ ఉద్ఘాటించారు.

రాజకీయాలనేవి నాయకుల అధికారం కోసం కావు సామాన్య ప్రజానీకాన్ని అందలం మీద కూర్చోబెట్టాలన్న ఆలోచనకు స్ఫూర్తినిచ్చిన గొప్ప వ్యక్తి పవన్ కల్యాణ్ అని కొనియాడారు. 11 ఏళ్ల పాటు అవిశ్రాంతంగా రాజకీయ పోరాటం చేసి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు, కూటమి రూపకల్పనకు కీలకమైన వ్యక్తిగా ప్రపంచ చరిత్రలోనే తనకంటూ ప్రత్యేక ముద్ర ఏర్పరుచుకున్న నాయకుడు పవన్ అని అభివర్ణించారు. రాజకీయానికి కొత్త నిర్వచనం చెప్పిన వ్యక్తి పవన్ అని స్పష్టం చేశారు. తొలి నుండి అంకిత భావం ఉన్న వ్యక్తి, ఎత్తిన జెండాను దించకూడదన్న నిఖార్సైన వాదం, సమయోచిత నిర్ణయాలు, అలుపెరగని పోరాటాలు పవన్ ను రాష్ట్రస్థాయిలో కాకుండా జాతీయ స్థాయిలో గొప్ప రాజకీయ నాయకుడిగా నిలబెట్టిన లక్షణాలని వివరించారు. 11 ఏళ్ల పాటు నిర్విరామంగా సాగిన ప్రయాణం, ఏనాడూ వెన్ను చూపని వైనంతో కీలక అడుగులు వేసి ప్రజాక్షేత్రంలో పవన్ కల్యాణ్ నిలబడ్డారన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ కేవలం ఒకే ఒక్క సీటు గెలిచిన సమయంలో తనతో పవన్ కల్యాణ్ ఒక మాట అన్నారని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

ఓటమి అనేది తనను గంట మాత్రమే బాధపెట్టిందని, కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు జనసేన జెండాను నిలబెట్టాలన్నది తన లక్ష్యమన్నట్లు చెప్పి నేడు తన వెంట నడుస్తున్న జనసైనికులకు, ప్రజానీకానికి అండగా నిలిచారన్నారు. రాజకీయాల్లో 100 శాతం స్ట్రైకింగ్ రేట్, 21 ఎమ్మెల్యే స్థానాలు, 2 ఎంపీలతో నిలబెట్టిన అన్ని చోట్లా గెలిచి ప్రపంచ రికార్డును సాధించారన్నారు. ప్రపంచ చరిత్రలో ఇదే రికార్డు.. ఈ తరహా మరే పార్టీకి లేదన్నారు.

అధికారంలోకి రాగానే విర్రవీగే ప్రభుత్వాలు చూశాం.. నోటికొచ్చినట్లు మాట్లాడే దుర్మార్గులను చూశాం.. బూతులు తప్ప మరొకటి తెలియని నాయకులను చూశామని గత ప్రభుత్వ నేతల తీరును మంత్రి దుర్గేష్ ఎండగట్టారు. ఈ సందర్భంగా మాటలతో విర్రవీగుతున్న వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు.. జగన్ మోహన్ రెడ్డికి మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి తండ్రి కాకపోయి ఉంటే జగన్ కౌన్సిలర్ గా కూడా పనికిరారని ఎద్దేవా చేశారు.

నాడు ప్రతిపక్షంలో ఉన్నా, నేడు అధికారపక్షంలో ఉన్నా మాట మీరలేని నాయకుడు పవన్ కల్యాణ్ అని మంత్రి దుర్గేష్ అన్నారు. ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ తాను నిర్వర్తిస్తున్న కీలక పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, గ్రామీణ నీటి సరఫరా శాఖల సత్ఫలితాలు ప్రజలకు చేరువ చేయాలని నిరంతరం తపన పడుతున్నారన్నారు. నేడు పవన్ కల్యాణ్ అందించే దిశానిర్దేశంలో ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ విజయాలను తెలుపుతూ ప్రపంచంలోనే ఉక్కుమనిషిగా పేరొందిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, గ్రేట్ విజినరీగా పేరొందిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పేదల కంట కన్నీరు రాకుండా చూసే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్‌లు రాష్ట్రాన్ని సువర్ణాధ్యాయంగా మలచడానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ నాగబాబు, పార్లమెంట్, శాసన సభ, మండలి, కార్పొరేషన్ ఛైర్మన్ లు, డైరెక్టర్లు, పవన్ కల్యాణ్ పిలుపు మేరకు జనసేన జెండా రెపరెపలాడుతుండటానికి కారణమైన జనసైనికులు, వీర మహిళలు, ప్రవాసాంధ్రులకు మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

## గుడివాడ సొసైటీలో భారీ స్కాం!

- రూ. 8 కోట్లకు పైగానే అవినీతి
- ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళిన కార్మికులు
- నేరుగా ఆ ఆఫీసుకు వెళ్ళి, విచారణ
- నలుగురు సభ్యుల సొమ్ము రూ.40 వాడుకున్నా... గుమస్తా అంగీకారం
- మిగతా సొమ్ము సంగతి అధ్యక్షురాలు లక్ష్మీకే తెలుసన్న రాజు
- 22 ఏళ్ళ కిందట మృతి చెందిన వ్యక్తి పేరిట రూ.10లక్షల రుణం
- మంత్రి లోకేష్ దృష్టికి అవినీతి వ్యవహారం
- బాధితులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే రాము



గుడివాడ, మహానాడు:
వైసీపీ హయంలో గుడివాడ నియోజకవర్గంలో జరిగిన అవినీతిని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి... సిఐడి ఎంక్వైరీ కొరతానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ మున్సిపల్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌లో జరిగిన కోట్లాది రూపాయల కుంభకోణాన్ని సొసైటీ కార్మికులు శుక్రవారం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు. సొసైటీలో జరిగిన అవినీతిని సభ్యులు వివరించారు. 22 ఏళ్ల క్రితం చనిపోయిన వ్యక్తిపై కూడా 2022లో 10 లక్షల రుణం తీసుకున్నారని కార్మికులు చెప్పడంతో ఎమ్మెల్యే ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

సభ్యులతో కలిసి సత్యనారాయణపురంలోని సొసైటీ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే రాము రుణాల అవకతవకలపై గుమస్తా రాజును వివరణ అడిగారు. తాను నలుగురు సభ్యులకు చెందిన 40 లక్షలు వాడుకున్నానని, ఇతర సొసైటీ సభ్యుల రుణాల వివరాలన్నీ అధ్యక్షురాలు లక్ష్మీకే తెలుసని గుమస్తా రాజు ఎమ్మెల్యే రాముకు చెప్పడంతో, విషయం విన్న కార్మికులందరూ ఆందోళన వ్యక్తం చేశారు.

విచారణ చేసి దర్యాప్తు చేపట్టాలని వన్ టౌన్ పోలీసులకు ఎమ్మెల్యే రాము సూచించారు. జరిగిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లానని, విచారణ చేయిస్తానని ఆయన చెప్పారని ఎమ్మెల్యే కార్మికులతో అన్నారు. జరిగిన అవినీతిని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి సిఐడి విచారణ చేయాల్సిందిగా కోరుతానని సభ్యులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

కోట్లాది రూపాయలు కార్మికుల కష్టాన్ని దోచుకున్న వారిపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ అవినీతిలో వైసీపీ నేతల పాత్ర కూడా ఉండడం దుర్మార్గమన్నారు. సుమారు ఎనిమిదిన్నర కోట్ల మేర అవినీతి జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందని, పూర్తిస్థాయి విచారణ చేయాల్సిందిగా ఇప్పటికే పోలీసులకు సూచించామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. వైసీపీ హయంలో గుడివాడలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరుగుతుందని, బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, కార్మిక సంఘ నాయకుడు వడ్డాది నాగరాజు, టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్రావు, గడ్డం ప్రకాష్ దాస్, మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## హత్యలకు పాల్పడి, ఏమీ ఎరగనట్టు నటించొద్దు!

- గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



పల్నాడు, మహానాడు: వైసీపీ ప్రభుత్వంలో అయిదేళ్ళు పిన్నెల్లి, పల్నాడు ప్రాంతంలో హత్యలు చేసి, ఆస్తులు ధ్వంసం చేసి, మహిళలపై అఘాయిత్యాలు చేసిన కొంతమంది అవాస్తవాలు మాట్లాడుతున్నారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంతా గురువారం పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి దగ్గరికి వెళ్లి, మమ్మల్ని గ్రామాల నుంచి పంపించేశారు, కూటమి నాయకులు మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని మాట్లాడడం చూస్తుంటే, దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉందని విమర్శించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు.

2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక్క వైసీపీ కార్యకర్త కూడా గురజాల నియోజవర్గంలో చనిపోలేదు. అదేవిధంగా 2019-24 మధ్య వైసీపీ అధికారంలో 11 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హత్యకు గురయ్యారు. ఎనిమిది మంది చిన్నారులు అక్రమ మైనింగ్ గుంతల్లో పడి చనిపోయారు. పిన్నెల్లి గ్రామంలో మనుషులను చంపారు. 40 మంది కాళ్లు, చేతులు విరగ్గొట్టారు. మహిళలపై అత్యాచారాలు చేశారు. భూములు ఆక్రమించుకున్నారు. ఆక్రమించుకున్న భూములను బ్యాంకులో పెట్టి లోన్లు తెచ్చుకున్నారు. తెలంగాణ మద్యం అమ్మారు. ఎన్నికలప్పుడు పిన్నెల్లి, తంగెడ గ్రామాల్లో నాటుబాంబులు తయారు చేశారు. అక్రమ మైనింగ్ చేశారు. అదేవిధంగా నదీ గర్భాన్ని కూడా వదలకుండా అక్రమ మైనింగ్ చేయడం జరిగింది.

పేదల నుంచి సర్వస్వం దోచుకున్న వైసీపీ నాయకులు ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారు. ముస్లింలపై దాడులు, తుమ్మలచెరువు సైదాపై దాడులు లేకపోతే పెదగార్లపాడు, గుత్తికొండ, పిడుగురాళ్ల బాలికలపై అఘాయిత్యాలు గాని, పిడుగురాళ్లలో బీసీ డాక్టర్ పై అఘాయిత్యం గాని, ఈరోజు అందుకే మేం జగన్మోహన్ రెడ్డిని పిన్నెల్లి ఎప్పుడు వచ్చినా ఆహ్వానిస్తాం. ఎందుకంటే మీ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి చేసిన నిర్వాకం, అక్రమాలు, అఘాయిత్యాలు ఆ చర్చా వేదికలో బయటపెడతాం. ఇప్పటికే బయట పెట్టున్నాం. అదేవిధంగా మీ ప్రభుత్వంలో జరిగిన దుర్మార్గాలను కూడా అదే చర్చ వేదికలో బయటపెడతామని ఎమ్మెల్యే అన్నారు.

## సీఎం వెంటనే వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలి

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

హైదరాబాద్, మహానాడు: గతంలో అసెంబ్లీ ఏ విధంగా జరుగుతుందో ప్రజలు చూసేవాళ్ళు.. అసెంబ్లీని కౌరవ సభలాగా కాంగ్రెస్ పార్టీ మార్చింది.. స్పీకర్‌ను జగదీష్ రెడ్డి



అవమానించలేదని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. చట్టసభలు, స్పీకర్ అంటే బిఆర్ఎస్ పార్టీకి గౌరవం.. దళితులు అంటే బిఆర్ఎస్ పార్టీకి గౌరవం. ఎక్కడా లేని విధంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టింది. సెక్రటేరియట్ కు అంబేద్కర్ విగ్రహం పేరు బిఆర్ఎస్ పెట్టింది. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహంకు ఇప్పటి వరకు సీఎం దండ వేయలేదు. స్పీకర్ ను అవమానం చేశారని సభా సమయాన్ని వృథా చేశారు. స్పీకర్ పై ఒత్తిళ్ళు ఉన్నాయి.

స్పీకర్‌ను వ్యక్తిగతంగా జగదీష్ రెడ్డి సభలో అన్నట్లు వీడియో బయటపెట్టండి. గవర్నర్ ప్రసంగంలో రుణమాఫీ మొత్తం అయినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సభను పూర్తిగా తప్పుదోవ పట్టిస్తుంది. ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరిని సస్పెండ్ చేసి సభ నడుపుకుంటారా? జగదీష్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేసి ప్రజా సమస్యలపై చర్చించండి. అసెంబ్లీ సమయాన్ని వృథా చేయకండి. బిఆర్ఎస్ హయాంలో అప్పులు చేసినా ప్రజలకు సంపద పంచాం. తెలంగాణ రైతులు పుట్టెడు దుఃఖంతో ఉన్నారు. బిల్లులపై చర్చ జరగకుండా ఉండాలని ప్రభుత్వం చూస్తోంది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేకుండా అసెంబ్లీని నడపాలని ప్రభుత్వం భావిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి తన తండ్రి లాంటి కేసీఆర్ మరణం కోరుకుంటారా? రేవంత్ చేసిన మార్చురీ వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి. సీఎం వెంటనే వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలి.





మలక్‌పేటకు చెందిన బిఆర్ఎస్‌పార్టీ నాయకులు తీగల అజిత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సునరిత రెడ్డి దంపతులను శనివారం మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. వారి కుమారుడు కనిష్క్ రెడ్డి ఓ ఆర్ ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం ముసారాం బాగ్ లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆజాం, సామా ప్రభాకర్ రెడ్డి, విఠల్ రెడ్డి, నర్సింగ్, నరేష్ తదితరులు ఉన్నారు.

## 'దర్శి'ని అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దుతా..

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మహానాడు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంపూర్ణ సహకారంతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందని టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మునగపాడులో చౌడేశ్వరి అమ్మవారి తిరునాళ్లలో ఆమె శుక్రవారం పాల్గొని, మాట్లాడారు. దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్ళేందుకు కృషి చేస్తానని, ఇందులో భాగంగానే దొనకొండ ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. ఉపాధి అవకాశాలు పెంచేందుకు త్వరలో సోలార్ పార్కును ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దొనకొండ మండల టీడీపీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వర రావు, బండారు శ్రీను, తెల్లబాడు గ్రామ టీడీపీ నాయకులు, మహిళలు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ॥ శనివారం 15, మార్చి 2025 ॥

## బెంగళూరు ఎయిర్ పోర్టులో సీఎం సతీమణి భువనేశ్వరికి ఘన స్వాగతం

**బెంగళూరు:** చిత్తూరు జిల్లా, కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కొలమడుగు పంచాయతీ కదిరి ముత్తనపల్లి గ్రామంలో పదేళ్ళకు ఒకసారి కురుబ కులస్తులు అత్యంత వైభవంగా జరిపే శ్రీ సంతూరు మొండి కాళు సిద్దేశ్వర స్వామి, శ్రీ బీరేశ్వర స్వామి, శ్రీ బత్తె శ్వర స్వామి, రేవణ సిద్దేశ్వర స్వామి, చెన్నకేశ్వర స్వామి బ్రహ్మోత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవానికి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి విచ్చేశారు. ఆమెకు బెంగళూరు ఎయిర్ పోర్ట్ లో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, ఇతర నేతలు ఘన స్వాగతం పలికారు.








## విజయానికి గుర్తు హెూలీ!

**- నారా లోకేష్, విద్య, ఐటీ శాఖల మంత్రి**

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ హెూలీ. రంగుల పండుగ హెూలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని కోరుకుంటూ తెలుగు ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు.

## ట్రిపుల్ ఎక్స్ సోప్స్ అధినేత మృతిపై పెమ్మసాని సంతాపం

**గుంటూరు, మహానాడు:** పరోపకారి, సామాజిక సేవకుడు, స్నేహశీలి అయిన మాణిక్వేల్ ఆకస్మిక మరణం పట్ల గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాణిక్వేల్ మరణం గురించి ఢిల్లీలో ఉన్న పెమ్మసాని తెలుసుకుని, తన సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు నుంచి గుంటూరు వచ్చి, ట్రిపుల్ ఎక్స్ సోప్ అనే వ్యాపార సంస్థ ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగిన



ఆయన ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని పెమ్మసాని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వితరణ చేసిన మానవతావాది అయిన మానిక్వేల్ పవిత్ర ఆత్మకు సద్గతి లభించాలని, మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు పెమ్మసాని ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## హెూళీ భారతీయ సంస్కృతిని ఇనుమడింపచేస్తుంది

- **కేంద్ర మంత్రి మేఘవాల్**

**విజయవాడ, మహానాడు:** బీజేపీ మాజీ ఎంపీ జీవీఎల్ నర్సింహారావు నివాసంలో హెూలీ మిలన్ శుక్రవారం జరిగింది. కేంద్ర న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి, ఎమ్మెల్యే ఎన్. ఈశ్వర



రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, పురందేశ్వరి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు అందరితో మాట్లాడారు. హెూలీ భారతీయ సంస్కృతి ని ఇనుమడింప చేస్తుందని మేఘవాల్ అన్నారు.

## ప్లాస్టిక్ నిషేధిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

- **ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

**వినుకొండ, మహానాడు:** పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ను ప్రజలందరూ నిషేధించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యుడు జీవీ ఆంజనేయులు కోరారు. వినుకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో గల హర్ష స్కూల్లో స్వచ్ఛభారత్ నిర్వహించగా ముఖ్య అతిథిగా ఆంజనేయులు పాల్గొని, మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరమని, 100 మైగ్రేన్ ఉన్న ప్లాస్టిక్ భూమిలో కరగకపోవటంతో కాలుష్యం పెరుగుతుందని, మంచినీరు కలుషితమై ప్రజలు అనారోగ్య పాలవడం, ఆవులు, అనేక జీవ ప్రాణులు మరణిస్తున్నాయన్నారు.

ప్లాస్టిక్ వాడకం వచ్చే కాలుష్యంతో అనేక ప్రమాదాలు ఉన్నాయని, ప్రజలందరూ ఐక్యంగా ప్లాస్టిక్ వాడకండి నియంత్రించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు. వినుకొండ ప్రాంతంతో పాటు పల్నాడు జిల్లాలో వ్యాపారులందరూ ప్లాస్టిక్ విక్రయాలను వెంటనే నిలిపివేయాలని



ఆయన కోరారు. ప్లాస్టిక్ నియంత్రణలో ప్రభుత్వం నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలందరూ కలిసి ప్లాస్టిక్ వాడకం నియంత్రించి స్వచ్ఛాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, కమిషనర్ సుభాష్ చంద్రబోస్, కూటమి పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# 6 నెలల్లో అందుబాటులోకి ఇంటిగ్రేటెడ్ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్

- **రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**

**కర్నూలు, మహానాడు:** ఆరు నెలల్లో ఇంటిగ్రేటెడ్ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులోకి తీసుకొని వచ్చేందుకు అని రకాల చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. శుక్రవారం పత్తికొండ మండలం, దూదేకొండ రెవెన్యూ గ్రామం, కోతిరాళ్ళ పంచాయతీ వద్ద రూ.11 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు మంత్రి టీజీ భరత్..ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుతో కలిసి భూమి పూజ నిర్వహించి శిలాఫలకం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కర్నూలు ఎంపీ, పత్తికొండ ఎంఎల్ఏ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి కోరగా వెంటనే అందుకు సంబంధించిన పనులు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్టు తెలిపారు. ఆ మేరకు ఈ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు కొరకు నిధులు పుష్కలంగా ఉన్నాయని.. ఈ ప్రాజెక్టు ఏర్పాటు ఆరు నెలలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి.. ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ, కాంట్రాక్టర్ లను ఆదేశించారు.. యూనిట్ స్థాపన త్వరగా పూర్తయితే ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి విచ్చేసే అవకాశాలు ఉన్నాయన్నారు.

ఈ ప్రాజెక్టు స్థాపనకు 11 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 32 మందికి ప్రత్యక్ష ఉపాధి, 100 మందికి పరోక్ష




ఉపాధి కల్పన ఉంటుందన్నారు..టొమాటో కెచప్, టొమాటో పేస్ట్, టొమాటో పికిల్ లాంటి ఉత్పత్తులు తయారు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏ రకమైన బాటిల్‌లో అయినా కెచప్ ఒకటే రకంగా ఉంటుందని ఇక్కడ టొమాటో పంట పండించే రైతులతో మాట్లాడి ప్రత్యేకమైన జిన్ తో టొమాటో పంట పండిస్తే అదే రకమైన కెచప్ లాగా ఉండడంతో పాటు నాణ్యత కూడా ఉండడంతో సేల్ చేసుకునే దానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు.

టొమాటో పంటలు పండించే రైతులకు అటువంటి విషయాల గురించి వారిలో అవగాహన కల్పించాలని కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. టొమాటో పల్ప్ చేసినట్లయితే రోజు 10 నుండి 15 మెట్రిక్ టన్నులు చేయవచ్చునన్నారు.. డీహైడ్రేషన్ కి ఐతే రోజు 5 మెట్రిక్ టన్నులు చేయవచ్చునన్నారు. ఒకవేళ టొమాటో పంట లేని పక్షంలో మామిడి, బనానా, పపాయ, జామ పండ్లను ప్రాసెస్ చేసుకోవచ్చునన్నారు. జిల్లాలో పత్తికొండ ప్రాంతంలో టొమాటో పంట సాగు చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ యూనిట్ ఏర్పడిన తర్వాత టొమాటో లు రోడ్ల మీద పడేసే పరిస్థితి ఎక్కడ ఉండదన్నారు.

కర్నూలు పార్లమెంటు సభ్యుడు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ నిమిత్తం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పత్తికొండకు వచ్చిన సందర్భంగా మన ప్రాంతానికి టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరామని, ఆ మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ.11 కోట్ల రూపాయలతో టమోటా ప్రాసెస్ యూనిట్‌కు శంకుస్థాపన జరిగిందన్నారు. ఇదే విధంగా ఓర్వకల్లు మండలంలో కూడా ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ కూడా ఏర్పాటు చేయాలని మంత్రి, కలెక్టర్ ని పార్లమెంటు సభ్యుడు కోరారు. కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ టమాటో పండించే రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఈ టొమాటో ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు ను 11 కోట్ల రూపాయలతో తీసుకొని వచ్చామన్నారు.

రాష్ట్రంలో టమోటో పంట లక్ష 20 వేల ఎకరాలలో పంట సాగు చేస్తే 7 వేల 900 హెక్టార్ల పంట మన జిల్లాలో సాగు అవుతుందని అందులో కూడా 30 నుండి 40 శాతం పంట సాగు పత్తికొండ లో అవుతుందన్నారు.. రేట్ ఉన్నపుడు మార్కెట్ లో అమ్ముకున్నప్పటికీ, మిగతా రోజులలో వాటిని ప్రాసెసింగ్ చేసి వివిధ రకాల ఫార్మాట్ లకు మార్చి వాటిని మార్కెటింగ్ చేసేందుకు వీలుగా ఈ యూనిట్ ను ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు.

పత్తికొండ శాసన సభ్యుడు కె.ఈ శ్యాంబాబు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో రైతులు ఎక్కువగా టమోటా పంటను సాగు చేస్తూ ఉంటారు, ఒక్కొక్కసారి టమోటా కు గిట్టుబాటు ధర కూడా లేకుండా రేటు పూర్తిగా పడిపోవడం చేత రైతు చాలా నష్టపోతున్నారు, ఇది దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి పత్తికొండ నియోజకవర్గంలోని దూదేయకొండ రెవెన్యూ గ్రామ పరిధిలో 11 కోట్ల రూపాయలతో ఈ యూనిట్ నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈవో డాక్టర్ గెడ్డం శేఖర్ బాబు మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ లలో ఎక్కువ గ్రాంట్ మొత్తంతో 11 కోట్ల రూపాయలతో ఈ జిల్లాలో టొమాటో ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్ ఉందన్నారు.. ప్రాజెక్టు కి సంబంధించిన నిర్మాణం కూడా 6 నెలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, పత్తికొండ ఆర్డీవో భరత్, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, తుగ్గలి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.









## అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దివ్య రథోత్సవం

- **స్వామి వారి ఆశీస్సులు పొందిన మంత్రి నారా లోకేష్**

**మంగళగిరి, మహానాడు:** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్య రథోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్వామి వారిని దర్శించుకుని, ఆశీస్సులు పొందారు. జై నారసింహ, గోవింద నామస్మరణల మధ్య రథాన్ని లాగారు. స్వామివారి దివ్యరథోత్సవాన్ని వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. పురవీధులు భక్త జనప్రవాహంతో కిక్కిరిసి పోయాయి. రథాన్ని లాగేందుకు అందరూ పోటీపడ్డారు. అర్చకులు స్వామివారికి హారతి ఇచ్చి ఉత్సవాన్ని ప్రారంభించారు. అంతకుముందు దేవాలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.









జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 15, మార్చి 2025






విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ను టీటీడీ ఛైర్మన్ బీఆర్.నాయుడు, ఽ బోర్డు సభ్యులు, ఈవో శ్యామలరావు, జేఈవో వెంకయ్య చౌదరి ఉండవల్లి నివాసంలో కలిశారు. రేపు వెంకటపాలంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగే శ్రీనివాస కల్యాణోత్సవానికి మంత్రిని ఆహ్వానించారు.



## ఎస్సీ వర్గీకరణపై వైసీపీ స్ట్రాటజీ ఏమిటో చెప్పే దమ్ముందా?

- డొక్కా మాణిక్యవరప్రసాద్ సవాల్

**గుంటూరు, మహానాడు:** ఎస్సీ వర్గీకరణ పై కోర్టు తీర్పు వెలువడిన తర్వాత మంత్రి డోల వీరంజనేయులు నేతృత్వంలో చర్యలు చేపట్టారు. వర్గీకరణ విషయంలో ఆర్టికల్ 371డి ప్రకారం జిల్లాల విభజనల ప్రకారం చేస్తారన్న ఆరోపణలు ఉన్నాయని డొక్కా మాణిక్యప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఇక్కడి విలేఖర్లతో మాట్లాడారు. ఈ పరిస్థితి వల్ల వర్గీకరణ విషయంలో న్యాయ పరమైన ఇబ్బందులు ఎదురవుతాయి, మాదిగలకు అన్యాయం జరిగే పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే చంద్రబాబు దీనిపై దృష్టి సారించి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణకు మూలం కూటమి నేతల సహాయంతోనే మాదిగలకు న్యాయం జరిగింది. వర్గీకరణ విషయంలో వైసీపీ పార్టీ స్ట్రాటజీ ఏమిటో చెప్పే దమ్ముందా అని సవాల్ విసిరారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు ప్రజలకు ఎనలేని సేవలు చేశాను... వైసీపీ నేత కనక రావు అసత్య ఆరోపణలు చూస్తుంటే చాలా బాధగా ఉంది. కనక రావు గతంలో ఇబ్బందుల్లో ఉన్నప్పుడు నేను స్వయంగా ఆయనను సహాయపడ్డానని మాణిక్యవరప్రసాద్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## తమిళనాడులో ముదిరిన త్రిభాషా వివాదం

- హిందీ రూపీ సింబల్ తిరస్కరించిన స్టాలిన్
- వెంటనే బీజేపీ కౌంటర్

(వాసు)




హిందీని బలవంతంగా రాష్ట్రాలపై రుద్దుతున్నారనే విషయంపై పోరాడుతున్న తమిళనాడు ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. హిందీ అక్షరంతో ఉన్న రూపీ సింబల్‌ను తరిస్కరిస్తున్నట్టు ప్రకటించింది. ఆ రాష్ట్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కాపీల్లో రూపీ సింబల్‌కు బదులు తమిళంలో రూ అని రాశారు. కొత్త విద్యా విధానంలో మూడు భాషల ప్రతిపాదనపై తమిళనాడు అభ్యంతరం చెబుతోంది. దక్షిణాది రాష్ట్రాలపై హిందీని రుద్దే కుట్ర జరుగుతోందని స్టాలిన్ ఆరోపిస్తున్నారు.

తమిళనాడు బడ్జెట్ 2025-26ను ఈరోజు సభలో ప్రవేశ పెట్టనున్నారు. దీని కంటే ఒక్క రోజు ముందు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ రాష్ట్ర ఆర్థిక నివేదిక విడుదల చేశారు. అందులో రూపాయి చిహ్నం స్థానంలో భారత కరెన్సీని సూచించే తమిళ భాషా చిహ్నం ఉంది. అయితే, గతంలో తమిళనాడు బడ్జెట్ పత్రాలలో '?' చిహ్నాన్ని ఉంచేవారు.

“అందరికీ అన్నీ” అనే శీర్షికతో సీఎం ఈ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ అన్ని విషయాల్లో సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పేలా దీన్ని విడుదలచేశారు. తమిళ సాంస్కృతిక గుర్తింపు, భాషా గర్వాన్ని తిరిగి పొందేలా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.

సింబల్ మారుస్తున్న సంకేతాలు స్టాలిన్ ప్రభుత్వం ఇచ్చిన వెంటనే తమిళనాడు బిజెపి చీఫ్ అన్నామలై రియాక్ట్ అయ్యారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో కామెంట్స్ పోస్టు చేశారు. “తమిళ వ్యక్తి రూపొందించిన రూపాయి చిహ్నాన్ని డిఎంకె ప్రభుత్వ 2025-26 సంవత్సర రాష్ట్ర బడ్జెట్ పత్రాల్లో తీసేసింది. దీనిని భారతదేశం మొత్తం స్వీకరించింది. మన కరెన్సీలో పెట్టారు.

ఈ చిహ్నాన్ని రూపొందించిన తిరు ఉదయ్ కుమార్, మాజీ డిఎంకె ఎమ్మెల్యే కుమారుడు. మీరు ఇంకా ఎంత మూర?ంగా తయారవుతారు?” అని విమర్శించారు.




## గల్లీలో హెూదాను మరిచి తిట్లు - ఢిల్లీలో చిట్ చాట్లు

- రేవంత్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్:** కాలు గడప దాటదు కానీ .. ఢిల్లీలో మాటలు కోటలు దాటుతున్నాయి.నీళ్లు లేక పంటలు ఎండి- పొలాలు బీడువారి అన్నదాతలు అరిగోస పడుతుంటే .. కనీసం సాగునీళ్లపై సమీక్ష లేకుండా ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నావ్.

39 సార్లు ఢిల్లీ పోయి మీడియా ముందు సెల్ఫ్ డబ్బా కొట్టుకునుడు తప్ప, .. ఢిల్లీ నుండి సాధించిన పని .. తెచ్చిన రూపాయి లేదు.రాహుల్ గాంధీతో నీ సంబంధాల గురించి తెలంగాణకు ఏం అవసరం? మీ మధ్య సంబంధం ఉంటే మాకేంటి-ఊడితే మాకేంటి?తెలంగాణకు ఒరిగేది ఏంటి?

గ్రామ గ్రామాన, గల్లీ గల్లీల్లో మీకు ఓటేసి మోసపోయాం అని జనం చివాట్లు పెడుతుంటే-చీమకుట్టినట్టు కూడా లేని నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నావ్. మొహం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు .. ఆడ లేక పాతగజ్జెలు అన్నట్లు హామీల అమలు చేతగాక గాలి మాటలు .. గబ్బు కూతలు.



06
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 15, మార్చి 2025

## మసీదులు, ఆలయాల్లో లౌడ్ స్పీకర్లపై ఆంక్షలు

- యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్



లక్నో: మతపరమైన ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్ల వినియోగంపై సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా వ్యవహరించాలని ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. మసీదులు, ఆలయాలు తదితర ప్రార్ధన స్థలాల్లో 55 డెసిబెల్స్ కంటే తక్కువ ఉండేలా చూసుకోవాలన్నారు. ఏ మతం లేదా మతపరమైన ప్రదేశాలల్లో లౌడ్ స్పీకర్ల అవసరం లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన గుర్తుచేశారు. ఈ మేరకు రాష్ట్రంలో అభివృద్ధి ప్రాజెక్టులు, హోలీ వేడుకలపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. హోలీ వేడుకల సమయంలో అధిక సౌండ్ డీజేలను నిషేధించాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, దుకాణాలు, వాణిజ్య సముదాయాలు తదితర కీలక ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే, పశువుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలన్నారు. స్మగ్లర్లు, వాహన యజమానులు, పశువుల అక్రమ రవాణాకు సహకరించే పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో పలు ప్రాజెక్టుల పనులు నత్తనడకన సాగుతున్నాయని, వెంటనే పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ వేసవిలో ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు.



గుంటూరులోని అరండల్ పేటలో ట్రిపుల్ ఎక్స్ సోప్ అధినేత, సేవారత్న, విద్యాదాత, అన్నదాత, స్ఫూర్తి ప్రధాత, దివికేగిన ధృవతార డాక్టర్ అరుణాచలం మాణిక్యవేల్ (అన్నాజ్) (78) అనారోగ్య సమస్యల కారణాలతో మరణించారు. వారి పార్థీవ దేహానికి శుక్రవారం మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## ఉచితంగా వినికిడి యంత్రాల పంపిణీ

రామగిరి, మహానాడు: మండల కేంద్రంలోని పరిటాల రవీంద్ర ఆడిటోరియంలో మూడు రోజుల పాటు వినికిడి లోపం (చెవుడు) గల వారికి పరీక్షలు నిర్వహించారు. దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. అవసరమైన రోగులకు ఉచితంగా వినికిడి మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, సంస్థ ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




ట్రిపుల్ ఎక్స్ అధినేత అరుణాచల్ మాణిక్య వేల్ లాంటి మానవతావాది మృతి చాలా బాధాకరమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం అరండల్ పేటలోని ఆయన నివాసంలో మాణిక్య వేల్ భౌతికకాయాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ఏపీఎస్ఆర్టీసీ మాజీ ఉద్యోగులు కార్మికులకు పెన్షన్లు పెంచాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

విజయవాడ, మహానాడు: ఏపీఎస్ఆర్టీసీలో పనిచేసే పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, కార్మికులకు నెలవారి పెన్షన్ రూ.10 వేలకు పెంచి ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీనగర్ ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ అప్పారావు అధ్యక్షతన జరిగిన సభలో రామకృష్ణ మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ



ఉద్యోగుల పట్ల గౌరవం ఉందని, ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటినుండి రీజనల్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించానని తెలిపారు. ఉద్యోగులు పని రోజులలో సెలవులు పెట్టకుండా 100 శాతం విధులలో ఉంటారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు తమ పెన్షన్ లు పెంచమని లేదా సామాజిక పెన్షన్లు అయినా ఇవ్వండంటూ అడగటం ఇదే మొదటి సారి అని, ఇది ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. 35 సంవత్సరాలపాటు సంస్థలో పనిచేసిన ఉద్యోగులకు పెన్షన్ అరకొర ఇవ్వటం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం అందరికీ పెన్షన్ లు ఇస్తున్నట్లు ప్రచారం చేస్తుందని చెప్పారు. పదవి విరమణ చేసిన ఆర్టీసీ ఉద్యోగులకు నెలవారి రూ.10వేలు ఇవ్వాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు.

అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఏపీఎస్ ఆర్టీసీ సంస్థలో 35 సంవత్సరాలు చేసి రిటైర్ అయిన మాకు పెన్షన్ చాలా తక్కువ వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నగర్ కార్యదర్శి జి కోటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కైలాస్ నాథ్, రాష్ట్ర కోశాధికారి కె.వి.ఆర్.డి ప్రసాద్, అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఏ.నరసింహారావు, ఎస్ ఎస్ ఆర్ శర్మ, వీ వెంకటేశ్వరరావు, జేఎంఆర్ నాయుడు, గౌరవ కార్యదర్శి వి వి కే రాయి, ప్రధాన కార్యదర్శి ఎం సీతారాం, కార్యదర్శులు ఎస్కే భాష, విశ్వేశ్వరరావు, రాజారెడ్డి, ఎన్ వి నారాయణ, రాధాకృష్ణ , వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారులు, రాష్ట్ర బస్ డిపో యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాశీనాయన జ్యోతిక్షేత్రం ధ్వంసానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

- ఇది హిందూధర్మంపై జరిగిన దాడి
- అటవీశాఖ ఈ కూల్చివేతలకు పాల్పడితే మంత్రి పవన్ మౌనం
- ఇదేనా పవన్ కల్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ?
- మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఫైర్



తాడేపల్లి, మహానాడు: కాశీనాయన జ్యోతిక్షేత్రంలోని నిర్మాణాల ధ్వంసానికి కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని వైయస్ఆర్సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. తాడేపల్లి వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో లక్షలాది మంది భక్తులు అత్యంత పవిత్రంగా భావించే కాశీనాయన జ్యోతిక్షేత్రంలో జరిగిన ఈ నిర్మాణాల కూల్చివేతలతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షకుడిగా చెప్పుకునే పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న అటవీశాఖకు చెందిన అధికారులే ఒక హిందూ ధార్మిక, సేవా క్షేత్రంలో పెద్ద ఎత్తున కూల్చివేతలకు తెగబడటాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

నల్లమల అటవీప్రాంతంలోని కాశీనాయన జ్యోతిక్షేత్రం పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రం. రాయలసీమతో పాటు కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి కూడా నిత్యం భక్తులు పెద్ద సంఖ్యలో కాశీనాయన క్షేత్రానికి వస్తుంటారు. ఈ క్షేత్రంపై అటవీశాఖ అధికారులు దాడి చేసి, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ సత్రాలు, గోశాల, క్షవరశాల, అన్నదాన సత్రం, వంటశాలను ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా కూల్చివేయడం దారుణం. ఇది హిందూ ధర్మంపై జరిగిన దాడిగా భావిస్తున్నాం. ఇది అత్యంత దురదృష్టకరమైన ఘటన. రాష్ట్రంలో అటవీశాఖ మంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్‌కు తెలియకుండానే అటవీశాఖ అధికారులు ఈ ధ్వంసానికి పాల్పడ్డారా? లక్షలాది మంది హిందువులు ఈ కూల్చివేతలపై ఆవేదన వ్యక్తం చేయడం, ఈ ప్రభుత్వంపై మండిపడుతున్నా కూడా పవన్ కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారు? తన శాఖలోని అధికారులు చేసిన విధ్వంసను, హిందూధర్మంపైన దాడిని ఆయన సమర్థిస్తున్నారా? ఇదేనా పవన్ కు హిందూధర్మంపై ఉన్న నిజమైన గౌరవం?

### రాజకీయం కోసమే మంత్రుల క్షమాపణలు

రాష్ట్రంలో ఏం జరిగినా తక్షణం తెలుసుకునే సాంకేతికత ఉందని గొప్పగా చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబుకు కాశీనాయన క్షేత్రంను అటవీశాఖ అధికారులే ధ్వంసం చేస్తుంటే సమాచారం లేదని తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం. హిందువుల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహంను చూసి మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ సాక్షిగా క్షమాపణలు చెప్పడమే కాదు, తన సొంత ఖర్చుతో తిరిగి ఆ నిర్మాణాలను చేపడతామని చెప్పడం రాజకీయం కాదా? అటవీశాఖకు చెందిన మంత్రి పవన్ కల్యాణ్ మౌనంగా ఉంటే, సంబంధం లేని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించడంను ఎలా అర్థం చేసుకోవాలి? తిరుపతిలో వైకుంఠ ఏకాదశి కోసం జరిగిన ఏర్పాట్లలో తొక్కిసలాట జరిగి ఆరుగురు మృతి చెందాగానే అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ హడావుడి సంఘటనా స్థలంకు వెళ్ళి క్షమాపణలు చెప్పారు. మరి తన శాఖ పరిధిలోనే అధికారులు ఒక హిందూ ఆధ్మాత్మక, సేవా క్షేత్రంలో నిర్మాణాల కూల్చివేతలకు పాల్పడితే ఎందుకు పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పకుండా ముఖం చాటేశారు? ఇలా రాజకీయాల కోసం ప్రతిసారీ క్షమాపణలు చెబుతున్న కూటమి ప్రభుత్వంలోని మంత్రులను ఈ రాష్ట్రంలోని హిందువులు ఎందుకు క్షమించాలి? వీరి ప్రభుత్వంలోనే మౌనంగా ప్రేక్షక పాత్ర పోషిస్తున్న బీజేపీని ఎందుకు క్షమించాలి?


### 13 హెక్టార్లను మినహాయించాలని ఆనాడే వైయస్ జగన్ లేఖ

నల్లమల రిజర్వ్‌ఫారెస్ట్ పరిధిలో కాశీనాయన క్షేత్రంలో ఉన్న 13 హెక్టార్లను రిజర్వ్ ఫారెస్ట్ నుంచి మినహాయించాలని వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో సీఎం వైయస్ జగన్ 2023 ఆగస్టు 18న కేంద్ర అటవీశాఖ మంత్రి భూపేష్ యాదవ్ కి ఒక లేఖ రాశారు. జ్యోతిక్షేత్రంకు ఉన్న పవిత్రత, సేవా కార్యక్రమాల నిర్వహణను, హిందూధర్మం కోసం చేస్తున్న కృషిని పరిగణలోకి తీసుకుని ఈ భూములను మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. నిజంగా ఈ భూములు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్నాయన్నదే అభ్యంతరం అయితే దాని మినహాయింపునకు గతంలో వైయస్ జగన్ చేసినట్టుగానే కేంద్రంపై వత్తిడి తీసుకువచ్చే కార్యక్రమాన్ని పవన్ కల్యాణ్ ఎందుకు చేయలేదు? అంటే ఆయనకు దీనిపైన ఆసక్తి లేదని అర్థం చేసుకోవాలా?

టీడీపీ హయాంలో విజయవాడలో 42 ఆలయాలను కూల్చివేశారు. గోదావరి పుష్కరాల్లో 28 మంది చంద్రబాబు ప్రచార యావకు చనిపోయారు. తిరుమలలో వెయ్యికాళ్ళ మంటపాన్ని కూల్చివేశారు. సదావర్తి సత్రం భూములను స్వాహా చేశారు. చివరికి రామతీర్థంలో రాముడి తలను నరికిన వ్యక్తికి సీఎం చంద్రబాబు సహాయ నిధి నుంచి రూ.5 లక్షలు ఇచ్చారు. అలాంటి పార్టీల కూటమి నేడు హిందూధర్మంపై మాట్లాడటం విడ్డూరంగా ఉంది.

## మహేశ్వర్‌రెడ్డికి బీజేపీలో గుర్తింపు లేదు

- అందుకే కాంగ్రెస్‌పై విమర్శలు
- తెలంగాణకు నిధులు రాకుండా అడ్డుపడుతున్నది కిషన్ రెడ్డే
- భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్: 11 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు ఏం చేసింది? ఏం హామీలను అమలు చేసిందో చెప్పాలని భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

చిత్తశుద్ధి లేని పాలన చేస్తున్నందుకు మొదట ప్రధాన మంత్రి మోదీని ప్రశ్నించాలని.. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ చెప్పారని, ఇప్పటి వరకు ఇందులో తెలంగాణ వాటా 80 లక్షలు రావాలని, అవి ఏమయ్యాయో చెప్పాలని కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గుర్తింపు బీజేపీలో లేదని, కేంద్రంలో బీజేపీ చిత్తశుద్ధి లేని పాలనను సాగిస్తోందని చామల విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాకుంటే రాజీనామా చేసి ప్రజాతీర్పు కోరాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడటం సరికాదని అన్నారు. బీజేపీలో గుర్తింపు కోసమే ఆయన 14 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అర్థమవుతోందని వ్యాఖ్యానించారు.

బడాబాబులకు వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు మాఫీ చేశారని, కానీ పేదవారి అకౌంట్లలో రూ.15 లక్షలు మాత్రం పడలేదని, తెలంగాణకు నిధులు రాకుండా అడ్డుపడుతున్నది కిషన్ రెడ్డేనని ఆరోపించారు. నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణతో దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయని, ఈ నెల 22వ తేదీన దక్షిణాది రాష్ట్రాల సమావేశానికి కిషన్ రెడ్డి హాజరు కావాలని, తెలంగాణ రాష్ట్రం తరఫున నిలబడాలని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

## ముఖ్యమంత్రికి మూడుచెరువుల నీళ్లు తాగిస్తాం..

- ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్: అసెంబ్లీ సాక్షిగా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ సర్కారుకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఒక్క పిలుపునిస్తే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలతో కదంతొక్కిన గులాబీ శ్రేణులకు ధన్యవాదాలు. ఇవాళ కార్యక్షేత్రంలో మీరు చూపించిన సమరోత్సాహం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వానికి కూడా కొండంత స్ఫూర్తినిచ్చింది.

14 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎలా ప్రాణాలకు తెగించి పోరాడారో, ఇవాళ ప్రధాన ప్రతిపక్షంగా కూడా తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంతకు రెట్టింపు తెగువతో మీరు పిడికిలి బిగించిన తీరు అభినందనీయం. బీఆర్ఎస్ శాసన సభ్యులు, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక సస్పెండ్ చేసి సభ నుంచి పారిపోయిన కాంగ్రెస్ సర్కారు, ప్రజాక్షేత్రంలో నాలుగు కోట్ల ప్రజల నుంచి మాత్రం తప్పించుకోలేదు. పరిపాలన చేతకేక శాసనసభలో బీఆర్ఎస్ గొంతునొక్కాలని చూస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలపక్షాన తప కుండా మూడుచెరువుల నీళ్లు తాగిస్తాం..

ఆరు గ్యారెంటీలతో ఆగంచేసి, 420 హామీలతో మభ్యపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దివాళా దిశగా నడిపిస్తున్న కాంగ్రెస్ సర్కారు పాపం పండింది. బీఆర్ఎస్ ఇవాళ పూరించిన జంగ్ సైరన్ ఆరంభం మాత్రమే. రానున్న రోజుల్లో ఈ మోసకారి ప్రభుత్వం మెడలు వంచేదాకా ఉద్యమపంథాను కొనసాగిద్దాం. ప్రాణాలకు తెగించి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకునేందుకు ఇలాగే సంఘటితశక్తిగా ముందుకు సాగుదాం..



ఈనెల 20వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా, విజయవాడ పున్నమి ఘాట్‌లోని బెరం పార్కు లో జరుగుతున్న ఆధునీకరణ పనులను పరిశీలిస్తున్న ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఇంజనీరింగ్ అధికారులు.





పదో విడతలో ఏడుగురు అర్హులకు 9 లక్షల 50వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అనంతపురం ఎమ్మెల్యేని దగ్గుపాటి ప్రసాద్ శుక్రవారం పంపిణీ చేశారు.

## పవన్ విజయానికి తానే కారణమని ఎవరైనా అనుకుంటే అది వారి ఖర్మ

- టీడీపీ నేత వర్మపై జనసేన ఎమ్మెల్సీ నాగబాబు పరోక్ష వ్యాఖ్య

కాకినాడ, మహానాడు:
నాయకులు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి... ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఏం జరుగుతుందో చూశాం...నోటిదురుసు ఉన్న నేతకు ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదని జనసేన 12వ ఆవిర్భావ సభలో



జనసేన ప్రధాన కార్యదర్శి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ అన్న కె.నాగబాబు అన్నారు. రాజకీయాల్లో జాగ్రత్తగా మాట్లాడాలని పవన్ చెప్పారు. జగన్ లాంటి హాస్యనటుడు ఎన్నో కలలు కన్నారు... ఇటీవల జగన్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి... మరో 20 ఏళ్ల వరకు కలలు కంటూనే ఉండాలనే జగన్‌కు సలహా ఇస్తున్నట్టు తెలిపారు. నాగబాబు ఇంకా ఏమన్నారంటే... పిఠాపురం ప్రజలు, జనసైనికులకు రుణపడి ఉన్నాం... పిఠాపురంలో ఘన విజయం సాధిస్తానని పవన్ కు ముందే తెలుసు... పవన్ పుట్టేటప్పుడు కూడా తల్లికి నొప్పి, బాధ తెలియనివ్వలేదు... ప్రజల బాగోగులు చూసే వ్యక్తి.. పవన్ కల్యాణ్... పవన్‌లా గొప్ప వ్యక్తి కావాలి.. లేకుంటే ఆయనకు అనుచరుడిగా ఉండాలి... వచ్చే రెండు, మూడు తరాల గురించి ఆలోచించే వ్యక్తి పవన్... నాకు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చిన పవన్ కు కృతజ్ఞతలు... దేవుడుఅడిగితేనే వరాలిస్తాడు.. అడగకుండానే వరాలిచ్చే వ్యక్తి.. పవన్... జనసైనికుడిని అని చెప్పుకునేందుకు గర్వపడుతున్నా...

## వెంకన్నకు విన్నవిద్దాం.. రండి..!

- అలిపిరి నుంచి తిరుమలకు పాదయాత్ర..!
- మార్చి 17 న వేలాది మంది భక్తులతో మహా పాదయాత్ర
- పలు డిమాండ్లతో స్వామి వారికి వినతిపత్రం
- తిరుమల పరిరక్షణకు రామచంద్ర యాదవ్ మరో కార్యక్రమం

విజయవాడ, మహానాడు:
తిరుమలలో జరుగుతున్న అపచారాలు అవినీతిపై ఎన్ని పోరాటాలు, నిరసనలు చేసినా టీటీడీ, ప్రభుత్వం స్పందించడం లేదని బీసీవై జాతీయ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల పవిత్రత, పరిరక్షణ లక్ష్యంగా స్వామీజీలు, భక్తులతో కలిసి ఈనెల 17న (సోమవారం) ఉదయం 8 గంటలకు అలిపిరి నుండి మెట్లమార్గంలో తిరుమల చేరుకొని తిరుమల సమస్యలు, ప్రక్షాళనపై ప్రతిఒక్కరు నేరుగా స్వామివారికి వినతిపత్రం సమర్పించే పవిత్రమైన కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొని టీటీడీకి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించే కార్యక్రమంలో భాగమవ్వాలని ఆయన కోరారు.




తిరుమలలో పాప ప్రక్షాళనతో పాటు భక్తుల మనోభావాలను పరిరక్షించడం.. స్వామి పవిత్రత కాపాడడం కోసం.. ఆ మహత్తర బాధ్యత ఆ స్వామికే విన్నవించాలన్న డిమాండ్‌తో ఆయన ఆధ్వర్యంలో ఈ నెల 17 అలిపిరి నుంచి తిరుమల వరకు మహా పాదయాత్రకు ఆయన శ్రీకారం చుట్టారు. సోమవారం ఉదయం 8 గంటలకు అలిపిరి నుంచి మొదలయ్యే ఈ పాదయాత్ర తిరుమల వరకు కొనసాగుతుంది. రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో స్వామీజీలు, వేలాది మంది భక్తులు ఈ మహా పాదయాత్రలో పాల్గొంటారు. పాదయాత్ర తర్వాత స్వామికి వినతిపత్రం అందించే మహత్తర కార్యక్రమం ఉంటుంది.

## టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణమే ఇవ్వాలి

- సీఎంను కోరిన సీపీఐ నేతలు

అమరావతి, మహానాడు: రాష్ట్రంలో పేదలకిచ్చే ఇళ్లస్థలాల కోసం రూ.10 వేల కోట్లు కేటాయించి, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేసేందుకు, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణమే



స్వాధీనపరిచేందుకు తగు చర్యలు చేపట్టవలసిందిగా సీఎంను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణతో పాటు రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్లు కోరారు. పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయం... పట్టణాల్లో, గ్రామాల్లో పేదలకు వచ్చే ఇళ్ల స్థలాలను నివాసయోగ్యంగా, గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించాలి. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటుచేసిన లేఅవుట్లను మార్పుచేసి పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్లస్థలాలను కేటాయించాలి. రోడ్లు, విద్యుత్, మంచినీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని వారు చంద్రబాబును అభ్యర్థించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
07
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 15, మార్చి 2025 ||

**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పట్ల కనీస గౌరవ మర్యాదలు లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ గారికి ఫిర్యాదు చేసిన మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ మరియు మాలాకాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**




## రూ.15 వేల పింఛన్ దారుల్లో 3 వేల మంది అనర్హులు?



**అమరావతి:** అక్రమంగా పింఛన్లు పొందుతున్న వారు అడ్డంగా దొరికిపోతున్నారు. నెలకు రూ.15వేలు, రూ.6 వేల చొప్పున పింఛన్ పొందేవారిలో అక్రమార్కుల గుట్టు బయటపడుతోంది. నెలకు రూ.15 వేల పింఛన్ పొందే వారిలో 19 వేల మంది వివరాలను వైద్యబృందాలు తాజాగా ఆన్లైన్లో నమోదు చేశాయి. వాటిని సెర్ప్ అధికారులు విశ్లేషించగా, 3 వేల మంది ఆ మేర పింఛన్ పొందేందుకు యోగ్యులు కారని తేలింది.

## అసెంబ్లీ నుంచి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై రాష్ట్ర వ్యాప్తంగా భగ్గుమన్న బీఆర్ఎస్!

- వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పార్టీ శ్రేణులు ఆందోళన
- అసెంబ్లీని అడ్డాగా చేసుకుని కాంగ్రెస్ అరాచకాలకు పాల్పడుతుంది
- సమరోత్సాహంతో కదిలి నిరసన విజయవంతం చేశారు
- బీఆర్ఎస్ సైన్యానికి ధన్యవాదాలు తెలిపిన కేటీఆర్

**హైదరాబాద్, మహానాడు:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని శాసనసభ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదిలాబాద్ టూ ఆలంపూర్ తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మలను



కాలబెట్టారు.

ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నినదించారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం అన్నారు. ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న బీఆర్ఎస్ గొంతు నొక్కేందుకే సిఎం రేవంత్ రెడ్డి సస్పెన్షన్లను ఆయుధంగా మలుచుకున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలకు ప్రతిరూపమైన అసెంబ్లీని తన నియంతృత్వ పోకడలతో రేవంత్ రెడ్డి భ్రష్టుపట్టించారని విరుచుకుపడ్డారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా చెప్పుకోవడానికి ఒక్క మంచి పని కూడా చెయ్యని రేవంత్ రెడ్డి, తన చేతకానితనం బయటపడొద్దనే అసెంబ్లీలో బీఆర్ఎస్ నాయకులపై కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కితే ప్రజా కోర్టులో తేల్చుకుంటామన్నారు.

పార్టీ పిలుపు మేరకు తెలంగాణ గ్రామ గ్రామాన సమరోత్సాహంతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వాన్ని ఎండగట్టిన కార్యకర్తలు, నాయకులకు కేటీఆర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలను, హామీల అమలు మోసాన్ని ఇదే స్ఫూర్తితో ఎప్పటికప్పుడు ఎండగడదామని పిలుపునిచ్చారు.

## వరల్డ్ బ్యాంక్ ఫెలోషిప్‌కు తెలంగాణ ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ ఎంపిక

- కృష్ణ భాస్కర్‌కు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అభినందనలు
- భారతదేశం నుంచి ఎంపికైన ఏకైక అధికారి కృష్ణ భాస్కర్

**హైదరాబాద్:** వరల్డ్ బ్యాంక్ ఫెలోషిప్ కు తెలంగాణ ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ ఎంపిక అయ్యారు. స్టాటిస్టిక్స్ మరియు అనాలిటిక్స్ సంబంధించిన అంశంపై గత సంవత్సరం నుంచి ప్రపంచ బ్యాంకు ఫెలోషిప్ కోర్సు నిర్వహిస్తుంది. Massachusetts Institute of Technology (MIT) కోర్సులో మాస్టర్ ఆఫ్ అప్లైడ్ సైన్స్‌లో చదువు కొని అందులో చేసిన ప్రాజెక్టు వర్క్ ప్రధాన ఆధారంగా ఈ ఫెలోషిప్ కు ఎంపిక చేశారు. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా ఫెలోషిప్ కోసం 2600 పైచిలుకు దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ప్రపంచ వ్యాప్తంగా 33 మంది ప్రభుత్వంలో పని చేసిన అధికారులను ఎంపికగా చేశారు. కాగా భారతదేశం నుంచి ఎంపికైన ఏకైక అధికారి కృష్ణ భాస్కర్ కావడం గమనార్హం. ఫెలోషిప్ లో భాగంగా వాషింగ్టన్ డీసీలో తొమ్మిది రోజుల పాటు నేరుగా ట్రైనింగ్ పొందేం దుకు రావాలంటూ వరల్డ్ బ్యాంక్ అధికారులు కృష్ణ భాస్కర్‌కు ఆహ్వానం పంపారు. ఆరు నెలల కోర్సులో భాగంగా ప్రత్యేక శిక్షణ తదుపరి డిజిటల్ అనుబంధంగా ఈ కోర్సు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఫెలోషిప్‌కు ఎంపికైన కృష్ణ భాస్కర్ అమెరికా వెళ్లడానికి ప్రభుత్వం అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కోర్సు కు సంబంధించిన వ్యయం మొత్తం వ్యయం మొత్తం వరల్డ్ బ్యాంక్ భరిస్తుంది. స్టాటిస్టిక్స్ మరియు అనాలటిక్స్ సంబంధించి అనుబంధాన్ని గుర్తించి ప్రపంచవ్యాప్తంగా ఈ రంగంలో ప్రభుత్వ అధికారులను ప్రోత్సహించాలనేది వరల్డ్ బ్యాంక్ ఆలోచన. ఈనెల 18 నుంచి 27 వరకు అమెరికాలో ప్రత్యక్ష కోర్సు జరుగనుంది.



### కృష్ణ భాస్కర్ కు ఉపముఖ్యమంత్రి అభినందనలు

ప్రతిష్టాత్మకమైన వరల్డ్ బ్యాంక్ ఫెలోషిప్ కు ఎంపికైన తన స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ ను గురువారం అసెంబ్లీ ఆవరణలో అభినందించారు. భారతదేశ వ్యాప్తంగా ఒకే ఒకరు ఎంపిక కావడం అది మన రాష్ట్రానికి చెందిన ట్రాన్స్కో సీఎండి కావడం పై హర్షం వ్యక్తం చేశారు.

## ప్రశ్నించే స్థాయి నుంచి పరిష్కరించే స్థాయికి ఎదిగింది

- 11 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో అవమానాలు... మరెన్నో ఛీత్కారాలు
- కష్ట కాలంలో అండగా నిలబడింది జన సైనికులు, వీర మహిళలే
- ప్రజా ఉద్యమాలు నిర్మించి ప్రజల అభిమానం చూరగొన్నాం
- 100 శాతం స్ట్రైక్ రేట్ సరికొత్త చరిత్రను లిఖించాం
- పిఠాపురం జయకేతనం సభలో ప్రసంగించిన పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**పిఠాపురం:** 'జనసేన పార్టీ రాజకీయ ప్రస్థానంలో 11 ఏళ్లు ముగిశాయి. 12వ వసంతంలోకి అడుగుపెట్టాం. ఎన్నో అనుమానాలు... మరెన్నో అవమానాలు దాటుకొని దేశం కోసం, రాష్ట్ర ప్రజల కోసం నిలబడ్డాం. ప్రశ్నించే పార్టీ ఇప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించే పార్టీగా ఎదిగింది. అసలు ఈ పార్టీ ఏంట్రా.? అనే స్థాయి నుంచి పార్టీ అంటే ఇదేరా అన్న స్థాయికి చేరుకున్నాం. ఈ విజయం వెనుక వెన్నెముకలా నిలబడింది జన సైనికులు, వీర మహిళలే' అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా జరిగిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం జయ కేతనం సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "11 ఏళ్లు చాలా కష్టమైన ప్రయాణం చేశాం. ఎన్నో ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చాం. ఈ ప్రయాణంలో తనతో పాటు నిలబడి ప్రయాణం చేసిన ప్రతి ఒక్కరిని పవన్ కళ్యాణ్ గౌరవించారు. కొంతమంది ఆ గౌరవాన్ని నిలబెట్టుకోలేకపోయారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, బిడ్డల భవిష్యత్తు కోసం అని త్రికరణ శుద్ధిగా నమ్మి ప్రయాణం చేసిన ప్రతి ఒక్కరు ఈ రోజు మీ ముందు కూర్చున్నాం. నేను పార్టీలో చేరినప్పుడు ఆయన నాతో ఒక్కటే చెప్పారు... ఈ ప్రయాణం పదవుల కోసం



కాదు... ప్రజలకు అండగా నిలబడే యువ నాయకత్వాన్ని తయారు చేయగలిగితే అదే చాలు అన్నారు. ఈ రోజు ప్రజలకు అండగా నిలబడే నాయకత్వాన్ని తయారు చేస్తున్నారు.

### మాది ఎప్పుడూ ప్రజా పక్షమే

జనసేన పార్టీది ఎప్పుడూ ప్రజల పక్షమే. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా... అధికారంలోకి రాగానే మరోలా మారిపోయే పార్టీ కాదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రోడ్ల దుస్థితిపై గుడ్ మార్నింగ్ సీఎంసార్ అనే డిజిటల్ క్యాంపెయిన్ చేశాం. అధికారంలోకి రాగానే పల్లె రోడ్లకు మహర్దశ తీసుకొచ్చాం. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పల్లెల్లో 3300 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు వేశారు. నాయకులు వెళ్లడానికే భయపడే ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లి మరీ రోడ్లు నిర్మిస్తున్నాం.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నరసాపురం వేదికగా మత్స్యకారుల ఉపాధికి గండి కొట్టే 217 జీవోను వ్యతిరేకించాం. అధికార పక్షంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే జీవోను రద్దు చేశాం. వైసీపీ హయాంలో రైతుల ఇక్కట్లను తెలుసుకోవడానికి గోదావరి జిల్లాల్లో పర్యటించాము. కాకినాడలో దీక్ష కూడా చేశాం. అధికారంలోకి రాగానే 5.42 లక్షల మంది రైతుల నుంచి 33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం.

రూ.7800 కోట్లు 24 గంటల్లోనే అన్నదాతల ఖాతాల్లో జమ చేశాం. ప్రజలు మనస్ఫూర్తిగా జనసేన పార్టీని నమ్మారు కనుక 2024 సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ తో ఆశీర్వదించారు. జనసేన పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా అధికార పక్షంలో ఉన్నా విలువలతో కూడిన రాజకీయాలు మాత్రమే చేస్తుంది.

### కూటమి స్ఫూర్తిని కాపాడే బాధ్యత మనపైనే ఎక్కువ

అమరావతిలో రైతుల పడుతున్న ఇక్కట్లను ఢిల్లీ పెద్దల వద్దకు తీసుకువెళ్లింది పవన్ కళ్యాణ్ . విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు నినాదంతో ఏర్పాటైన స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తున్నామని కేంద్రం ప్రకటించగానే ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలకు పరిస్థితి వివరించి వినతిపత్రం ఇచ్చి దానిని అడ్డుకున్నది పవన్ కళ్యాణ్ . వేలాది మంది కౌలు రైతులు బలవన్మరణాలకు పాల్పడితే వారి కుటుంబాలకు అండగా నిలబడింది పవన్ కళ్యాణ్.

తన సొంత నిధులు నుంచి రూ. 5 కోట్లు ఇచ్చారు. ఇలా భారతదేశంలో ఏ రాజకీయ నాయకుడైనా ఇచ్చారా..? ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ నుంచి చాలా మంది కార్యకర్తలు, అభిమానులు ఆవిర్భావ సభ కోసం తరలివచ్చారు. వారందరికీ ధన్యవాదాలు. కూటమి అన్నాకా చిన్న చిన్న ఇబ్బందులు సహజం. వాటన్నింటిని అధిగమించి కలిసిమెలిసి ముందుకు సాగాలి.

కూటమి స్ఫూర్తిని కొనసాగించాలి. కూటమి స్ఫూర్తిని పెంచే బాధ్యత తెలుగుదేశం, బీజేపీ నాయకుల కంటే మన పార్టీపైనే ఎక్కువ ఉంది. ప్రతిపక్ష ఓటు చీలనివ్వనని శపథం చేసి మూడు పార్టీలు కూటమిగా ఏర్పడ్డానికి కారణం పవన్ కళ్యాణ్ . దానికి అనుగుణంగా మన ప్రయాణం సాగాలి. వైసీపీ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోయింది.

ఇంత ఆర్థిక విధ్వంసం మునుపెన్నడు జరగలేదు. రాష్ట్రం కష్టకాలంలో ఉంది. తోడుగా నిలబడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఎన్ని ఆర్థిక కష్టాలు చుట్టుముట్టినా ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చి తీరుతాం. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి గెలుపుకు ఎటువంటి స్ఫూర్తిని కొనసాగించారో... వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అదే స్ఫూర్తిని కొనసాగించాల"ని కోరారు.


## రాజకీయాల్లో నూతన ఒరవడి సృష్టించిన పార్టీ జనసేన

- అంచెలంచెలుగా పార్టీ ఎదిగిన తీరు అనిర్వచనీయం
- పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పోరాటాలు చేశాం
- ప్రజా ఉద్యమాలతో ప్రజల మనసు గెలుచుకున్నాం
- నవ శక నిర్మాణానికి పునరంకితమవుతాం
- జయకేతనం ఆవిర్భావ సభలో జనసేన పార్టీ ప్రజాప్రతినిధులు

**పిఠాపురం:** రాష్ట్ర రాజకీయాల్లో నూతన ఒరవడి తెచ్చిన పార్టీ జనసేన. పేద వాడి కంట కన్నీరు తుడిచేందుకు పుట్టిన పార్టీ జనసేన. రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నాయకుడు పవన్ కళ్యాణ్. ఆయన స్ఫూర్తితో పోరాటాలు చేశాం. జనం కోసమే జనసేన అని చాటాం. బంగారు భవిష్యత్ లక్ష్యంగా నవశక నిర్మాణానికి కష్టపడి పని చేద్దాం అని జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పిలుపు నిచ్చారు.

పార్టీని బలోపేతం చేసుకుంటూ ప్రజా సేవలో పునరంకితం అవుదామన్నారు. కూటమి భాగస్వామ్య పక్షంగా స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు చేతులు కలపాలని, యువత బంగారు భవిత కోసం పని చేస్తామని హామీ ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గం చిత్రాడలో జరిగిన 12వ ఆవిర్భావ సభ జయకేతనం వేదిక నుంచి అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగించారు. పిఠాపురం ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి సభకు శ్రీకారం చుట్టారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సభకు స్వాగతం పలికారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు కోన తాతారావు సభను నిర్వహించారు.

### సామాన్యుడిని అందలం ఎక్కించిన నాయకుడు పవన్ కళ్యాణ్ : మంత్రి కందుల దుర్గేష్



జయకేతనం సభను ఉద్దేశించి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ మాట్లాడుతూ "పేదవాడి కంట కన్నీరు తుడవడమే లక్ష్యంగా రాజకీయాలు ప్రారంభించిన నాయకుడు పవన్ కళ్యాణ్. రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త ఒరవడి సృష్టించిన నాయకుడు. రాజకీయాలు అధికారం కోసం కాదు.. సామా న్యుడిని అందలం ఎక్కించడాని కన్న ఆలోచనకు పదును పెట్టిన నాయకుడు. 11 ఏళ్ల పోరాటంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించడంతోపాటు ప్రపంచ రాజకీయ చరిత్రలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు.

### పవన్ వల్ల దేశం మొత్తానికి మంచి జరిగింది : కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... "సాధారణ మధ్య తరగతి కుటుంబంలో పుట్టి అందరిలాగే రాజకీయాలను దూరం నుంచి చూసే వ్యక్తికి పార్లమెంటు సెంట్రల్ హాల్లో ప్రమాణ స్వీకారం చేసే అవకాశం కల్పించిన నాయకుడు పవన్ కళ్యాణ్ . పార్లమెంటుకి పంపడమే కాదు.. సభలో ఏం మాట్లాడాలి? ఎంత బాధ్యతతో పని చేయాలి అన్న విషయాలపై ఎప్పటికప్పుడు సూచనలి స్తారు. గత ప్రభుత్వం జల్ జీవన్ నిధులు ఖర్చు చేయకుండా మురిగి పోయే స్థితికి తెస్తే, పవన్‌కళ్యాణ్ స్వయంగా కేంద్ర పెద్దలతో మాట్లాడి స్కీముని పొడిగించేలా చేశారు. ఆయన వల్ల దేశం మొత్తానికి మంచి జరిగింది. అని అన్నారు.



### సౌత్ ఇండియా మోదీ పవన్ కళ్యాణ్ : కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ



కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ.. "గతం, వర్తమానం, భవిష్యత్తు మూడింటినీ ఆలోచించి ముందుకు తీసుకువెళ్లే నాయకుడు పవన్ కళ్యాణ్ . 2019లో ఓటమి తర్వాత డీలా పడిపోతారనుకుంటే... ఈ ప్రస్థానం 25 ఏళ్లు అని ధైర్యం చెప్పారు. ఐదేళ్ల పాటు మాతో నిర్విరామంగా పోరాటాలు చేయించారు. సమస్య వస్తే తక్షణం స్పందించి, నేడు మమ్మల్ని ఈ స్థాయికి తెచ్చారు. ఎన్నికల తర్వాత ఆయన 100 రెట్లు పెరిగారు. పవన్ కళ్యాణ్ స్థాయికి తగ్గట్టు పార్టీని పెంచుకుంటూ వెళ్లాలి. దేశంలో గౌరవ ప్రధాని మోదీ తర్వాత అంతటి ప్రజాదరణ కలిగిన నాయకుడు ఆయన. ఇప్పటికే చాలా మంది ఆయన్ను సౌత్ ఇండియా మోదీగా అభివర్ణిస్తున్నారు. పరిస్థితులు కూడా అందుకు అనుకూలంగానే ఉన్నాయి.

### మా మన్యం వీరుడు పవన్ : పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ



స్వతంత్ర పోరాట కాలంలో గిరిపుత్రులకు అండగా నిలిచిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అయితే.. అదే గిరిజన ప్రాంతాల్లో పర్యటించి మా గిరిపుత్రుల కష్టాలు తీర్చిన మా మన్యం వీరుడు పవన్ కళ్యాణ్ . డోలీ మోతల నుంచి విముక్తి కలిగించిన వ్యక్తి. రహదారి సౌకర్యాలు లేని గ్రామాలకు రహదారులు వేయించారు. తాగునీటి కష్టాలు తీర్చారు. నా ఎస్సీ, ఎస్టీ, నా బీసీ అన్న వ్యక్తి- పవన్ కళ్యాణ్ నరేగా నిధులతో రోడ్ల సదుపాయం కలిపించారు. మా గిరిపుత్రులంతా పవన్ కళ్యాణ్ కి రుణపడి ఉంటాం.

### ప్రజల కోసం నిలబడ్డాం: నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం మాధవి

నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం మాధవి మాట్లాడుతూ "రాష్ట్రంలోనే మొదటి సీటు నాకు ఇచ్చి వీర మహిళలకు జనసేన ఎంత గౌరవం ఇస్తుందో పవన్ కళ్యాణ్ రుజువు చేశారు. సీటు ఇవ్వడంతో పాటు అఖండ మెజారిటీతో విజయం సాధించే వరకు మా వెన్నంటి ఉండి మాకు చేయూత ఇచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్ . అవమానాలు, అరెస్టులు, వ్యక్తిగత అవహేళనలు పడి ముందుకు వచ్చాం. పవన్ కళ్యాణ్ పిలుపే శిరోధార్యంగా అన్ని వర్గాలకు అండగా నిలిచాం. ప్రజల కోసం నిలబడి.. ప్రజల కోసమే జనసేన అని చాటాం.. ఇక మీదట నవశక నిర్మాణానికి కష్టపడి పని చేయాలి" అన్నారు.

### స్వార్థం లేని రాజకీయ నాయకుడు పవన్ : అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ



అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ.. "కారణ జన్ముడు పవన్ కళ్యాణ్. గత ఎన్నికల్లో ఒంటిచేత్తో కురుక్షేత్ర సంగ్రామం నడిపించారు. కూటమి లేకపోతే అధికారం లేదు. పవన్ కళ్యాణ్ గారు లేకపోతే కూటమి లేదు. కూటమి ఏర్పడితేనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్న ఉద్దేశంతో మూడు పార్టీలను కలిపిన మహనీయుడు. మోదీ నా వెంత పవన్ ఉన్నారు అని చెప్పారు. రాష్ట్ర ప్రజలంతా పవన్ కళ్యాణ్ చెంతన ఉన్నారని నిరూపించారు. సమకాలీన రాజకీయాల్లో స్వార్థం లేని రాజకీయాలు చేసే నాయకుడు పవన్ కళ్యాణ్ . సకల సౌఖ్యాలు ఇచ్చే సినిమాలు వదిలి, స్వప్రయోజనాలు పక్కన పెట్టి రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా నిర్విరామంగా పోరాటం చేశాం.

### ఆయన మీదున్న నమ్మకంతో గెలిచాం : పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు




పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ.. 'ఒక వ్యక్తి కష్టం. ఆయన మీద ప్రజలకున్న నమ్మకంతో మేమంతా ఎమ్మెల్యేలుగా గెలిచాం. ప్రతి ఇంట్లో కొడుకు మాదిరి పవన్ కళ్యాణ్ చేసిన పోరాటాలు గుండెల్లో పెట్టుకుని ప్రజలు తోడుండి నడిపించారు. 21కి 21 మంది గెలవడం మా గొప్ప కాదు. పవన్ కళ్యాణ్ గారి కష్టం. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లో ప్రభుత్వ ప్రతిష్ట పెంచారు. ఇప్పటికీ ప్రజా సమస్యలపై స్పందిస్తూనే ఉన్నారు. రాజకీయాలు పదవుల కోసం కాదు ప్రజల అవసరాలు తీర్చడానికి అన్న ఆయన మాటలు పాటిస్తూ ముందుకు వెళ్తాం" అన్నారు.

### పిఠాపురం ప్రజల కష్టాన్ని మరువం : జనసేన పార్టీ తెలంగాణ ఇంఛార్జ్ శంకర్ గౌడ్



జనసేన పార్టీ తెలంగాణ ఇంఛార్జ్ శంకర్ గౌడ్ మాట్లాడుతూ "పిఠాపురం ప్రజల కష్టం నేడు రాష్ట్ర రాజకీయాలను శాసిస్తోంది. మీ కష్టాన్ని మరువం. జనసేన పార్టీ తెలంగాణలో పుట్టినా ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధిపథంలో దూసుకుపోతుంది. ఎన్నో కష్టనష్టాలకోర్చి పవన్ కళ్యాణ్ పార్టీని ఈ స్థాయికి తీసుకువచ్చారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణలోనూ ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాము.పవన్ కళ్యాణ్ కోసం యువరక్తం ఎదురు చూస్తోంది. కొంత సమయం మాకు కేటాయిస్తే అక్కడా ఇలాంటి విజయోత్సవ సభ నిర్వహించుకుంటాం అని అన్నారు.

## జగన్ మా ఆస్తులు కాజేశాడు : మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి



మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. బాలినేని వైసీపీని వీడతాడంటే ఎవరూ నమ్మలేదు. అందుకు కారణం ఉంది. నాకు జగన్ తండ్రి రాజశేఖరరెడ్డి రాజకీయ భిక్ష పెట్టాడు. నాకు వైఎస్ఆర్, ఎన్టీఆర్ ఇద్దరూ ఇష్టం. జగన్ తండ్రి రాజకీయ భిక్ష పెట్టారని నాలుగేళ్ల పదవీ కాలం వదులుకుని అతని వెంట నడిచా. అధికారంలోకి వచ్చాక మంత్రి పదవి ఇచ్చి తీసేశాడు. నాడు తన గురించి మాట్లాడాడని రఘురామ కృష్ణంరాజుని కొట్టించాడు. నేడు పోసానిని జైలుకి వెళ్లి పరామర్శిస్తాడు. చంద్రబాబు భార్య గురించి, పవన్ కళ్యాణ్ కుటుంబం గురించి మాట్లాడితే బాధ ఉండదా? చేసిన దుర్మార్గాలు ఎక్కడికీ పోవు. పవన్ కళ్యాణ్ గౌరవించిన రోజునే జనసేనలో చేరి ఉండాల్సింది.

బాలినేని జనసేనలో చేరి కూటమిని విడగొడతాడు అని కొన్ని పత్రికలు రాశాయి. నా వల్ల పవన్ కళ్యాణ్ కి ఎలాంటి ఇబ్బంది కలగదు. నా వల్ల ఆయన ఎదగాలని కోరుకునే ఏ పదవి అడగలేదు. పార్టీలో చేరినప్పుడు కేవలం మీతో సినిమా చేయాలని మాత్రమే అడిగాను. అందుకు ఆయన ఒప్పుకున్నారు. ఆ కోరిక తీరితే చాలు. నాకు ప్రాణం ఉన్నంత వరకు పదవి ఉన్నా లేకున్నా పవన్ కళ్యాణ్ వెంటే ఉన్నా.. రాజకీయాల్లో మా తండ్రి ఇచ్చిన ఆస్తిలో సగం అమ్ముకున్నాను. జగన్ మా ఆస్తులు, మా వియ్యంకుడికి ఉన్నవి కూడా కాజేశాడు. నాతో సహా గత ప్రభుత్వంలో పని చేసిన ఎమ్మెల్యేలందరిపైనా విచారణ జరపాలి" అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 15, మార్చి 2025 ‖



## 27,000 మంది భక్తులు శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని తిలకించేలా ఏర్పాట్లు

- టిటిడి ఈవో జె. శ్యామలరావు
- ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష
- శ్రీనివాస కళ్యాణోత్సవానికి 300 బస్సులు



**అమరావతి:** వెంకట పాలెంలో శనివారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని 27,000 మంది భక్తులు వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు టిటిడి ఈవో జె. శ్యామలరావు వెల్లడించారు. శుక్రవారం ఉదయం ఆలయం ముందు ఉన్న క్యాంపు కార్యాలయంలో టిటిడి అధికారులు, జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

సీఆర్డీఏ పరిధిలోని వెంకట పాలెంలో మార్చి 15 శనివారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని టిటిడి ఈవో వెల్లడించారు.

సీఆర్డీఏ పరిధిలోని 24 గ్రామాల ప్రజలు వేంకట పాలెం చేరేందుకు వీలుగా టిటిడి దాదాపు 300 బస్సులను ఏర్పాటు చేసింది. తుళ్లూరు, తాడేపల్లి, తాడికొండ, మంగళగిరి మండలాల ప్రజలు సులువుగా కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకునేందుకు వీలుగా బస్సులను ఏర్పాటు చేశారు.

అదేవిధంగా విజయవాడ నుండి అమరావతికి బస్సు సౌకర్యం విరివిగా ఉన్న నేపథ్యంలో మందడం నుండి ప్రతి 5 నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశారు. తద్వారా మందడం నుండి కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకునేందుకు బస్సు సౌకర్యం కల్పించింది.

అదేవిధంగా శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, పరిసర ప్రాంతాల్లో పుష్పాలంకరణ చేసేందుకు వేగంగా పనులు జరుగుతున్నాయి. దాదాపు 4 టన్నుల ఫ్లవర్స్, 30,000 కట్ ఫ్లవర్స్, ఆలయంలో మామిడి, అరటి, టెంకాయ తోరణాలతో అలంకరించనున్నారు. శ్రీవారి కళ్యాణానికి పూలమాలలు టిటిడి గార్డెన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 4 గం.ల నుండి 5 గం.ల వరకు చెన్నైకి చెందిన శ్రీమతి నిత్యశ్రీ మహదేవన్ గ్రూప్ ఆధ్వర్యంలో భక్తి సంగీత కార్యక్రమాలు జరుగనున్నాయి. సాయంత్రం 5 గం.ల నుండి 6.15 గం.ల వరకు చెన్నైకి చెందిన ప్రియా సిస్టర్స్ అన్నమాచార్య సంకీర్తనలను కల్పించనున్నారు. తదనంతరం కల్యాణోత్సవంలో శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కీర్తనలను ఆలపించనున్నారు.

శ్రీనివాస కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు శ్రీవారి లడ్డు, పసుపు, కుంకుమ ప్యాకెట్, పసుపు దారం, కంకణాలు, శ్రీవారి పుస్తక ప్రసాదం, కల్యాణోత్సవం అక్షింతలు కలిపి ఒక బ్యాగ్ లో పంపిణీ చేయనున్నారు.

శ్రీనివాస కల్యాణ వేదిక ప్రాంగణం ప్రాంతంలో 5 వేల ఫ్లడ్ లైట్లు, 25 జనరేటర్స్, 18 ఎల్ఈడీ స్క్రీన్ లు, దశావతారాలు, శ్రీవేంకటేశ్వరుడు, శ్రీ పద్మావతీ అమ్మవార్ల కటౌట్లు, ఆలయం పరిసరాలలో 60 తోరణాలతో పాటు శ్రీవేంకటేశ్వర ఆలయంలో విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, జేఈవో వి. వీరబ్రహ్మం, టిటిడి సివిఎస్వో హర్ష వర్ధన్ రాజు, ఎస్పీ సతీష్ కుమార్, సిఈ సత్యనారాయణ, పలువురు జిల్లా అధికారులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ హత్యకు రేవంత్ కుట్ర?

- అందుకే మార్చురీకి పంపిస్తామన్నారు
- హత్య చేస్తేనే కదా మార్చురీకి పంపేది?
- రేవంత్ మాటల వెనుక కుట్ర కోణం
- సీఎంపై చర్య తీసుకోండి
- పోలీసులకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ ఫిర్యాదు
- రేవంత్ రెడ్డి అరాచక పాలన
- రాహుల్ గాంధీకి ఇది కనిపించలేదా?
- కేసీఆర్‌పై చేసిన హేయమైన వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్

**హైదరాబాద్:** రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన నేరపూరిత, హేయమైన, అశ్లీల వ్యాఖ్యలను తక్షణమే ఖండిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ మండిపడ్డారు.

ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులకు ఫిర్యాదు చేసిన అనంతరం, డా. దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి చేసిన "మీకు మీరూ, మాకు స్టేచర్ ఉందని అనుకుంటే, స్ట్రెచర్ మీదకి పంపించిండ్రు ఇట్లనే చేస్తే, ఆ తర్వాత మార్చురీకి పోతారు" అనే వ్యాఖ్యల వెనుక తీవ్ర కుట్ర దాగి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"ఓ ఎమ్మెల్యే తో కలిసి రేవంత్ రెడ్డి హత్యా కుట్ర చేస్తున్నాడా? కేసీఆర్ పై శారీరకంగా హాని చేయాలని ప్రయత్నం చేస్తున్నారా? ఎవరైనా హత్యకు గురైనపుడే మృతదేహం మార్చురీకి వెళ్తుంది. కేసీఆర్ శరీరం మార్చురీకి ఎలా వెళ్తుంది? మీ అబద్ధపు హామీలను ప్రశ్నించినందుకా? ప్రజలను మోసం చేసినందుకా?

### రేవంత్ రెడ్డి పిచ్చిపట్టినట్టు వాగుతుండు - పోలీసులు ఎందుకు మౌనం?

రేవంత్ రెడ్డి "మార్చురీ" అనే పదాన్ని ఉద్దేశపూర్వకంగా వాడటం, కేసీఆర్ గారి ప్రాణాలకు ప్రమాదం ఉందని సూచించే సంకేతంగా ఉంది. ఇది నేరపూరిత బెదిరింపు మాత్రమే కాదు, రాష్ట్రంలో అశాంతిని, ప్రజల్లో భయాందోళనను పెంచే కుట్రపూరిత చర్య.

"ఓ రాజ్యాంగ బద్ధమైన ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి, ప్రజాస్వామ్యంలో ఓ ప్రముఖ నాయకుడిని చంపేస్తామని బహిరంగంగా హెచ్చరిస్తే, అది ప్రభుత్వమే హత్యా కుట్ర చేస్తోందన్న అర్థం కాదు?" అని డా. శ్రవణ్ ప్రశ్నించారు.

కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డి అణగదొక్కే భాషపై ఎందుకు నిశ్శబ్దం?

"రాహుల్ గాంధీ ఎప్పుడూ 'నఫ్రత్ కే బజార్ మే మోహబ్బత్ కా దుకాన్' అని మాట్లాడుతాడు. అదే రేవంత్ రెడ్డి మాత్రం భిన్నంగా వ్యవరిస్తాను."కేసీఆర్ పై ఇలా మాట్లాడటానికి %సా×జజ% అనుమతి ఇచ్చిందా? రాహుల్ గాంధీకి ఇది కనిపించలేదా? లేక రేవంత్ రెడ్డి భరతం పట్టడానికి కాంగ్రెస్ అధిష్టానం భయపడుతోందా?"

ఒక ముఖ్యమంత్రి మాటలకే అడ్డూ అదుపూ లేకుండా మాట్లాడితే, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతటి అవమానం? భారత రాజ్యాంగానికి, IPCకి, BNSSకి రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నాడు! రేవంత్ రెడ్డి చేసిన



ఈ నేరపూరిత వ్యాఖ్యలు భారత శిక్షాస్మృతి (IPC), భారత న్యాయ సంహిత (BNSS), భారత రాజ్యాంగంలోని అనేక నిబంధనలను ఉల్లంఘిస్తాయి.

నేరపూరిత బెదిరింపు (IPC సెక్షన్ 506, BNSS సెక్షన్ 352) – కేసీఆర్ ప్రాణాలకు ముప్పు కలిగించేలా వ్యాఖ్యలు చేయడం 7 ఏళ్ల జైలు శిక్షకు అర్హం.

ప్రజా దుష్ప్రచారం (IPC 505, BNSS 318) – రాష్ట్రంలో అస్థిరత, భయం, భద్రతా లోపాన్ని పెంచేలా ప్రవర్తించడం 3 ఏళ్ల జైలు శిక్షకు అర్హం.

రెచ్చగొట్టే ప్రకటనలు (IPC 504, BNSS 316) - 2 ఏళ్ల జైలు శిక్ష లేదా జరిమానా.

"రేవంత్ రెడ్డి మాటలు చిన్నవి కాదు, ఇవి ప్రణాళికాబద్ధమైన కుట్రలు!"

"ఇలా అహంకారంతో విర్రవీగిన వాళ్లు చరిత్రలో ఎప్పుడూ నాశనమయ్యారు. ఈ విష ప్రచారాన్ని కొనసాగిస్తే ప్రజలు రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతారు."

ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ కుమార్, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెంకటేష్, రాష్ట్ర నాయకులు డా. కురువ విజయ్ కుమార్, తోట్ల స్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు నమోదైంది.

రేవంత్ రెడ్డి పై తక్షణమే IPC & BNSS సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి. రేవంత్ రెడ్డిని విచారణకు పిలిచి, ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న కుట్రను బయటపెట్టాలి. కేసీఆర్భద్రతను పెంచాలి, ప్రభుత్వ హత్యా కుట్రలకు నిరోధక చర్యలు తీసుకోవాలి.

ఈ అరాచక ముఖ్యమంత్రిని నియంత్రించకపోతే, రేపు తెలంగాణలో ఏదైనా ప్రమాదం జరిగినా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది!" అని డా. దాసోజు శ్రవణ్ హెచ్చరించారు.

## నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టాం

మొదటి పేజీ తరువాయి..

చేశారు. ఈ సందర్భంగా జనసేన ప్రస్థానం మొదలు నుంచి, నేటి వరకూ తనకు ఎదురైన అనుభవాలను జనసైనికులతో పంచుకున్నారు.

దశాబ్దం పాటు పార్టీని నడపాలంటే ఎన్ని తిట్లు తినాలి? వ్యక్తిగత జీవితం నుంచి ఆరోగ్యం వరకు ఎన్నో పోగొట్టుకున్నా. మార్షల్ ఆర్ట్స్‌లో మూడు గ్రానైట్ రాళ్లు పెట్టి పగులకొట్టించుకున్న తాను, ఇప్పుడు తన రెండో కొడుకుని ఎత్తుకోలేనంత బలహీనపడినట్లు తెలిపారు. ప్రజలందరి ఆశీర్వాదంతో మళ్లీ బలం తెచ్చుకుంటానని పేర్కొన్నారు.

రాజకీయాల్లో పవర్ కోసం పని చేయాలి. లేదా బలమైన సైద్ధాంతికం ఉండాలని అన్నారు. పవర్ కోసం మర్డర్లు చేయిస్తాం. వేల కోట్లు దోచేస్తాం. కులాలను కెలికేస్తాం. రకరకాలుగా లాభపడతాం. కోడి కత్తిని వాడుకుంటాం అంటే నడవదని, అలాంటి వాటిని తాను ఎంచుకోలేదంటూ పరోక్షంగా వైఎస్ జగన్‌పై విరుచుకుపడ్డారు.

తాను సైద్ధాంతిక రాజకీయాన్ని ఎన్నుకున్నానని, అందుకే దేశ భద్రత కోసం ఆలోచిస్తానని అన్నారు. రికగ్నైజ్డ్ పార్టీగా జనసేన ఎదిగిందని.. ఎలా మార్చేసుకుంటావని ఏదో మాట్లాడేస్తుంటారని, ప్రత్యర్థుల మాటను పవన్ ఉటంకించారు. సమాజంలో మార్పు కోసం పని చేయాలని వచ్చినవాడిని. ఓట్ల కోసం వచ్చిన వాడిని కాదన్నారు.

రాజకీయాల్లో పవర్ కోసం పని చేయాలి. లేదా బలమైన సైద్ధాంతికం ఉండాలన్నారు. రికగ్నైజ్డ్ పార్టీగా జనసేన ఎదిగిందన్నారు. ఇన్ని మాట్లాడే ఇంగ్లీష్ పేపర్ వాళ్లు , ఒకసారి ఆలోచన చేసుకోండని చురకలంటించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ గురించి ప్రస్తావించారు. నా తెలంగాణ కోటి రత్నాల వీణ.. అంటూ తెలంగాణ గురించి గొప్పగా చెప్పారు.

ఇల్లేమో దూరం. చేతిలో దీపం లేదు. గుండె ధైర్యమే కవచంగా ధరించిన వాడిని కనుకే అన్నీ ఒక్కడినే అయి, 2014 లో జనసేన పార్టీ స్థాపించాను. భావ తీవ్రత ఉంది కాబట్టే 2018 లో పోరాట యాత్ర చేశాం. ఓటమి భయం లేదు కాబట్టే 2019 లో పోటీ చేశాం. ఓడినా



అడుగు ముందుకే వేశాను. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం.

మనం నిలదొక్కుకోవడమే కాకుండా.. నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం. మనం 2019లో ఓడినప్పుడు మీసాలు మేలేశారు, జబ్బలు జరిచారు, తొడలు కొట్టారు. మన ఆడపడుచులను అవమానించారు. ప్రజలను హింసించారు. ఇదేమి న్యాయం అని మన జనసైనికులు, వీర మహిళలు గొంతెత్తితో వారిపై కేసులు పెట్టి జైళ్లల్లో పెట్టారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిని అక్రమంగా జైలులో బంధించారు. వారి పార్టీ సీనియర్ నాయకులను రోడ్డు మీద రావాలంటే భయపడేలా చేశారు.

ఇక నాలాంటి వాడిపై చేయని కుట్ర లేదు, తిట్టని తిట్టు లేదు, వేయని నిందలు లేవు. ఈ ఎన్నికలో అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి తొడలు గొట్టినవారికి బుద్ధి వచ్చేలా ఆ గేట్లను బద్దలు కొట్టాం. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంట్‌లో ఇద్దరు ఎంపీలతో అడుగు పెట్టాం. దేశమంతా తల తిప్పి తిరిగి చూసేలా వంద శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించాం. ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈరోజు జయకేతనం ఎగురవేస్తున్నాం.



### జనసేన జన్మ స్థలం తెలంగాణ.. కర్మ స్థలం ఆంధ్ర

జనసేన జన్మ స్థలం తెలంగాణ అయ్యింది. కర్మ స్థలం ఆంధ్రప్రదేశ్ అయ్యింది. కృష్ణమాచార్య మాటలు మాకే కాదు. మన ప్రజలకు ఊతమిచ్చాయి. నా గుండె లోత్తుల్లో నుంచి మీ అందరికీ ధన్యవాదాలు. మూగబోయిన కోటి మంది తమ్ముళ్ల గళాన్ని వినిపించిన నా తెలంగాణా కోటి రతనాల వీణ. అలాంటి కోటి దివిటీల కాంతి జ్యోతి తెలంగాణా. ఆనాడు కరెంటు షాక్ తగిలి ప్రాణాపాయ స్థితిలో ఉన్న నాకు, చనిపోబోయిన నాకు కొండగట్టు ఆంజనేయుడి ఆశీస్సులు. నన్ను ప్రేమించే ప్రజల దీవెన నాకు ఊపిరి ఇచ్చింది.

అలాంటి తెలంగాణ బిడ్డలందరికీ నా హృదయపూర్వక వందనాలు. బండెనక గట్టి పదహారు బండ్లు కట్టి అంటూ, కాళ్లకు గజ్జె కట్టి చేతికి కర్ర పెట్టి ఆటని, పాటని ఆయుధంగా మలిచిన వాడు, యువతలో స్ఫూర్తిని నింపినవాడు, నేను కనిపిస్తే ఎలా ఉన్నావు తమ్ముడు అని ఆప్యాయంగా పలకరించే మన దగ్గర లేని నా గద్దరన్న.

మా ఆడపడుచులు, వీర మహిళల స్ఫూర్తి, పోరాటాన్ని నేను మరువను. మీరంతా రాణి రుద్రమలు. జనసేన వీరమహిళలు. అందరి క్షేమం కాంక్షించే సూర్య కిరణాల లేలేత కిరణాలు. తేడా వస్తే కాల్చి ఖతం చేసే లేజర్ భీమ్‌లు. మా జనసేన వీర మహిళలు

### నా పేరు అంటున్నారంటే నా మాట వినడం లేదని అర్థం

పవన్ కల్యాణ్ ప్రసంగిస్తుండగా, కొందరు అభిమానులు ఓజీ ఓజీ అని నినాదాలు చేశారు. దీంతో పవన్ కల్యాన్ వారిని వారించే ప్రయత్నం చేశారు. ఈ సభలో సినిమా గురించి మాట్లాడం సరికాదని హితవు చెప్పారు. ఇక్కడ జనసైనికులు ప్రాణలు తెగించి పోరాటం చేసినవాళ్లు. 450 మంది పైగా జనసైనికులు సిద్దాంతాలు నమ్మి చనిపోయారు. వారి గౌరవం కోసం, మనం సినిమాలు ఇక్కడ మాట్లాడవద్దు. ఇక్కడ నా పేరు అంటున్నారంటే నా మాట వినడం లేదని అర్థం. 11 సంవత్సరాల క్రితం పార్టీ పెట్టినప్పుడు ఒక్కడినే. ఈ 11 యేళ్లల్లో నేను పడ్డ కష్టాలు, బాధలు ఏమిటో కొంతైనా మీతో పంచుకుంటాను. మీ అందరినీ గుండెల్లో పెట్టుకున్నాను. మీరే నా కుటుంబం అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

### సూడో సెక్యూలరిజం వద్దు

సెక్యూలరిజం అంటే ఎవరు తప్పు చేసిన వారిని శిక్షించడం కావాలి. ఓట్ల కోసం మాట్లాడటం కాదు. సూడో సెక్యూలరిస్టులకు అందరికీ చెబుతున్నా. ఎక్కడ తప్పు జరిగినా దాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలి. గోద్రాలో అల్లర్లు జరిగినపుడు దాన్ని అంతా ఖండించాలి. అలాగే కరసేవకుల రైలును తగులబెట్టినపుడు కూడా అలాగే స్పందించాలి.

ఈ దేశంలో ఓట్ల కోసం కొందరు సూడో సెక్యూలరిస్టులుగా మాట్లాడటం మంచిది కాదు. జనసేన ఓటు బ్యాంకు రాజకీయాలు చేయదు. ఎక్కడా తప్పు జరిగినా తప్పుగా చెబుతాం. ఎవరైనా సరే ఏ మతం వారు అయినా సరే మొదట తప్పు చేసిన వారికి కచ్చితంగా శిక్షించాల్సిందే. ఇదే కోరుకుంటాం. ఒక్కొక్కరికి ఒక్కో న్యాయం ఉంటుంది. దానికోసం సెక్యూలరిజం తీసుకురావడం కరెక్టు కాదు.


### బహు భాషలు భారతదేశానికి మంచిది

దేశంలో అన్ని భాషలను గౌరవించాలి. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ బలం. త్రిభాష సిద్ధాంతం వద్దు.. హిందీ మాకొద్దు అనే తమిళనాడు నాయకులు వారి తమిళ సినిమాలను హిందీ డబ్ చేయడం మానుకోండి. ఉత్తరాది రాష్ట్రాల నుంచి పని వాళ్లను తీసుకురావడం మానేయండి. డబ్బులు మాత్రం హిందీ రాష్ట్రాల నుంచి కావాలి. వారి భాషను మాత్రం మాకొద్దు అంటే ఎలా..? భాషలను ద్వేషించాల్సిన అవసరం లేదు. సంస్కృతంలో మంత్రాలు చదవకూడదని చెబుతారు. సంస్కృతం దేవ భాష. హిందూ ధర్మంలో ఆ భాషలోనే మంత్రాలను పఠిస్తారు. ఇస్లాం ప్రార్థనలు అరబిక్‌లో ఉంటాయి. కేవలం హిందువులను మాత్రమే మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడటం ఎందుకు..? భాషల మధ్య వైరుధ్యాలు సృష్టిస్తే భారతీయుల మధ్య ఐక్యత, సమాచార మార్పిడి కూడా క్లిష్టమైపోతుంది. రూపాయి మార్కును బడ్జెట్ నుంచి తొలగిస్తే రాష్ట్రానికో పద్ధతి పెట్టాల్సిన పరిస్థితి వస్తుంది. ఇది దేశానికి మంచిది కాదు.

### దేశం నుంచి విడిపోతామని ఎలా చెబుతారు..?

ఏదైనా సమస్య ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలి. చర్చించుకోవాలి. అంతేగాని దేశం ఏమైనా కేకు ముక్కలాగ ప్రతిసారి దేశం నుంచి విడిపోతామని మాట్లాడతారేంటీ..? మీలాంటి వాళ్లు విడిపోతే నాలాంటి వాళ్లు కలపడానికి కోట్ల మంది వస్తారు.

ప్రతిసారి ఉత్తరాది, దక్షిణాది అని మాట్లాడతారు. ఉత్తరాదిన కైలాసంలో శివుడు కొలువైతే, దక్షిణాదిన ఆయన బిడ్డ మురుగన్ నివాసం ఉంది. తండ్రిబిడ్డలను ఎలా వేరు చేయలేరో, దేశాన్ని అలాగే వేరు చేయలేరు. దేశం నుంచి విడగొట్టాలని మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడండి. భాష, భావం వేరు అని దేశాన్ని విడగొట్టాలని చూస్తే సహించేది లేదు. ఒక ఇంట్లోని కుటుంబ సభ్యుల్లోనే రకరకాల మార్పులుంటాయి. అలాంటిది ఇంత భిన్నమైన దేశంలో కొన్నిమార్పులు సహజం. రాజకీయ వైరుధ్యాలను దేశాన్ని విచ్ఛిన్నం చేసేలా మార్చకండి.



### బహుభాషా ప్రావీణ్యం ఎంతో మంచిది

నేడు హెరిటీ పండుగ. మైత్రిని పంచే పండుగ. చెడు పోయింది. మంచి వచ్చింది అని ఉత్సవం చేసే పండుగ. మన జయకేతనం ఎగుర వేసిన రోజు. హెరిటీ రావడం యాదృచ్ఛికం కాదు. భగవంతుని నిర్ణయం. తమిళనాడు షణ్ముఖ్ యాత్రకు వెళితే, నాపై ఎంతో ప్రేమ చూపించారు. తమిళనాడు ప్రజలందరికీ మనస్ఫూర్తిగా నా నమస్కారాలు.

మహారాష్ట్ర వెళితే సినిమా పరంగా కాకుండా రాజకీయ పరంగా కూడా నాపై అబిమానం చూపారు. ఎన్డీయే కూటమి కోసం అక్కడ ప్రచారం చేయగా, 95శాతం విజయం సాధించాం. కర్నాటకలో కూడా నా మీద ప్రేమ చూపించేవాళ్లు ఎంతో మంది ఉన్నారు. బహుభాషా ప్రావీణ్యం ఎంతో మంచిది

### నా రక్తంలోనే హిందుత్వం ఉంది

చాలామంది అకస్మాత్తుగా పవన్ కళ్యాణ్ హిందు ధర్మ పరిరక్షకుడు అయిపోయాడు. సనాతనవాది అయిపోయాడు అని మాట్లాడుతున్నారు. వారికి చెప్పేదొక్కటే. నా రక్తంలోనే హిందుత్వం ఉంది. నేను 21 సంవత్సరాల వయసు నుంచి దీక్షలు చేస్తూ వచ్చాను. మొదటి నుంచి సనాతన ధర్మం పాటిస్తున్నవాడినే. నాకు సర్టిఫికేట్లు ఇవ్వాల్సిన అవసరం లేదు. నేను ఎవరి దగ్గరా ప్రూఫ్ చేసుకోవాల్సిన అగత్యం లేదు.

నాకు హిందుత్వం, సనాతన ధర్మం అనేది ఓట్ల కోసం అయితే 219 ఆలయాల మీద దాడి జరిగినపుడు నేను ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టాలి కదా..? కాని నేను సంయమనం పాటించాను. నిత్యం శ్రీరాముడిని కొలిచే మాకు రాముడు విగ్రహం తల నరికితే కోపం రాకూడదు అని చెప్పడానికి మీరెవరు..? హైదరాబాద్ లో ఓ నాయకుడు మాకు 15 నిమిషాలు సమయం ఇస్తే హిందువులందరినీ అంతం చేస్తామని చెబితే మేం మాట్లాడకూడదని చెబుతారేంటీ..?

బతుకమ్మను హేళన చేస్తూ మాట్లాడితే మౌనంగా ఉండమని చెబుతారేంటీ..? మేం పూజించే పార్వతీదేవి, లక్ష్మి దేవిలను తిడతారు. అయినా ఏం అనకూడదు అంటే ఎలా..? ఆ జనరేషన్ వెళ్లిపోయింది. ఇప్పుడు మేం తప్పును తప్పు అనే చెబుతాం. అల్లాకు, జీసస్ కు ఓ న్యాయం అమ్మవారికి ఓ న్యాయం అంటే కుదరదు.

### సనాతనం అంటే మంచి ధర్మం

సనాతన ధర్మం పాటించిన విజయనగర రాజులు మసీదు నిర్మించారు. బంగ్లాదేశ్ ఏర్పాటుకు సనాతన ధర్మం పాటించే ఆలోచనే మూలం. పాకిస్థాన్ మొదటి లా మినిస్టర్ శ్రీ జోగింద్రనాథ్ మండల్ గారు పాకిస్థాన్ వెళ్లిన తర్వాత అక్కడ ఆయన కుటుంబం ఊచకోతకు గురైతే మళ్లీ భారతదేశానికి కాందిశీకుడిగా వచ్చి చనిపోయారు. ఒకప్పుడు పాకిస్థాన్ లో 10 నుంచి 12 శాతం మేర హిందువులు ఉంటే ఇప్పుడు అక్కడ 1 నుంచి 2 శాతానికి తగ్గిపోయారు.

బంగ్లాదేశ్‌లో నిత్యం హిందువులు నరకయాతన అనుభవిస్తున్నారు. కాని భారతదేశంలో ముస్లింలను, క్రైస్తవులను ఎంతో గౌరవిస్తాం. వారికి సమాజంలో సొంతవారిగా చూసుకుంటాం. ఇది సనాతన ధర్మం చూపించిన గొప్ప దారి. అంతా బాగుండాలని, అందరూ బాగుండాలని కోరుకోవడమే సనాతన ధర్మ లక్ష్యం. తిరుపతి లడ్డూ కల్తీ జరిగినపుడు కూడా నేను దోషులను పట్టుకోవాలని అన్నాను తప్ప ఇస్లాం, క్రైస్తవం గురించి మాట్లాడలేదు. ఆఖరికి కల్తీ చేసిన వారు కూడా హిందువులనే తేలింది. తప్పు జరిగినపుడు తప్పు జరిగిందని నిర్భయంగా చెబుతాం. మా మనోభావాలు గాయపడినపుడు బయటకు వచ్చి మాట్లాడతాం. దానిలో తప్పేముంది.

### నియోజకవర్గాల విభజనపై చర్చకు రండి

నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని కొందరు మాట్లాడుతున్నారు. ఇలాంటివి ఏమైనా ఉంటే పూర్తిస్థాయిలో చర్చిద్దాం రండి. ఇంకా అసలు ప్రకటన రాకముందే రాజకీయాల కోసం విషయాన్ని పెద్దగా చేయడం, లబ్ధి పొందాలని చూడటం సరికాదు. ఉన్నతమైన పదవుల్లో ఉన్నవారు జాగ్రత్తగా మాట్లాడాలి. లేకు%శీ%టే ప్రజలు తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉంది. ద్రవిడ ఉద్యమాన్ని ప్రారంభించిన పెరియార్ కూడా బలిజ నేత. దేశమంతటికి బలమైన భావజాలం మనల్ని కలిపి ఉంచింది. దాన్ని గుర్తుంచుకోండి.

### సినిమాల పరంగా ఎదగాలని అనుకోలేదు

2009 లో ప్రజారాజ్యంతో నా రాజకీయం ప్రారంభమైంది. కానీ 2003 లో నా తండ్రికి చెప్పా. నేను రాజకీయాల్లోకి వస్తా అని. నేను సమాజం మీద బాధ్యతతో ఆలోచించా. సినిమాల పరంగా ఎదగాలని అనుకోలేదు. నా ఖుషీ సినిమా చూసి, గద్దర్ మా అన్నయ్యల ద్వారా నన్ను కలిశారు. ఏ మేరా జహా అనే పాటలో నా సీన్స్ చూసి, నన్ను గద్దర్ అభినందించారు. ఆ తర్వాత మా ఇద్దరి మధ్య అన్నదమ్ముల అనుబంధం ఏర్పడింది.

2006 లో ఢిల్లీ నుంచి ఒక ప్రొఫెసర్ వచ్చి రాజకీయాల్లోకి వస్తారా అని నన్ను అడిగారు. నాకు అప్పుడు రాజకీయాలపై అవగాహన లేదని, మెచ్యూరిటీ వచ్చాక వచ్చి కలుస్తా అని చెప్పాను. ఆ వ్యక్తిని ఇప్పటికీ అప్పుడప్పుడు కలుస్తూ ఉంటాను. ఆయనే ప్రొఫెసర్ శ్రీపతి రాముడు గారు. నన్ను సినిమాల్లో చూసి ఓజీ అంటున్నారు. నేను సమాజం కోసం ఆలోచన చేసే ఇటువంటి వారిని చూస్తాను. అణగారిన వర్గాల కోసం పని చేసే వ్యక్తి మన ప్రొఫెసర్ గారు. నా గుండెల నుంచి ప్రొఫెసర్ గారికి ప్రేమను మాత్రం ఇవ్వగలను

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

09

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 15, మార్చి 2025 ||

## మెగాస్టార్‌కి యు.కె పార్లమెంట్‌లో సన్మానం



అగ్ర కథానాయకుడు మెగాస్టార్ డా. చిరంజీవి కొణిదలకికి హౌస్ ఆఫ్ కామన్స్ – యు.కె పార్లమెంట్‌లో గౌరవ సత్కారం జరగనున్నది. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ, యుకె కి చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ మెంబర్ నవేందు మిశ్రా చిరంజీవి ని మార్చి 19న సన్మానించనున్నారు. సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్ మన్ సహా ఇతర పార్లమెంట్ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అదే వేదికపై బ్రిడ్జ్ ఇండియా సంస్థ, సినిమా మరియు ప్రజాసేవ.. దాతృత్వానికి చిరంజీవి చేసిన కృషిని గుర్తించి కల్చరల్ లీడర్షిప్ ద్వారా ప్రజాసేవలో ఎక్సలెన్స్ కోసం 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం చేయనున్నారు. బ్రిడ్జ్ ఇండియా సంస్థ అనేది యు.కెలో ఒక ప్రముఖ సంస్థ. ఇది పబ్లిక్ పాలసీని రూపొందించడానికి పనిచేస్తుంది. అలాగే వివిధ రంగాల్లోని వ్యక్తులు సాధించిన విజయాలు.. వారు తమ చుట్టూ ఉన్న సమాజంపై చూపించిన ప్రభావం మరింత విస్తృతం కావాలనే ఉద్దేశంతో వారిని సత్కరిస్తుంతుంది. బ్రిడ్జ్ ఇండియా సంస్థ లైఫ్ టైమ్ ఆచీవ్‌మెంట్ అవార్డును తొలిసారిగా అందజేస్తోంది. దాన్ని చిరంజీవి అందుకోనుండటం విశేషం. ఇది ఆయన కీర్తి కీరటంలో మరో కలికితురాయిగా నిలుస్తుంది. యు.కె కు చెందిన పార్లమెంట్ సభ్యులు, బ్రిడ్జ్ ఇండియా వంటి ప్రఖ్యాత సంస్థ అంతర్జాతీయ వేదికపై చిరంజీని సన్మానించటం, ఆయనకు లైఫ్ టైమ్ ఆచీవ్‌మెంట్ అవార్డ్ ఇవ్వటం అనేది ప్రత్యేకమైన సందర్భం. 2024లో భారత ప్రభుత్వం నుంచి రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్ ను చిరంజీవి అందుకున్నారు.



## మే 9న 'హరి హర వీరమల్లు'

**- మారిన 'హరి హర వీరమల్లు' విడుదల తేదీ**

**- మార్చి 28వ తేదీ నుంచి మే 9వ తేదీకి వాయిదా**

**- ఆలస్యంగా వచ్చినా సంచలనం సృష్టిస్తుందనే నమ్మకంతో చిత్ర బృందం**

ఈ సంవత్సరం విడుదల కానున్న భారీ భారతీయ చిత్రాలలో 'హరి హర వీరమల్లు' ఒకటి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. సినీ అభిమానులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రాన్ని, మొదట మార్చి 28న విడుదల చేయాలని అనుకున్నారు. కానీ, ఇంకా నిర్మాణాంతర కార్యక్రమాలు జరుగుతున్నందున విడుదలను వాయిదా వేశారు. చారిత్రాత్మక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతార్ లో పవర్ స్టార్ కనిపించనున్నారు. మొఘల్ రాజుల నుండి కోహినూర్ వజ్రాన్ని దొంగిలించడంతో పాటు, ప్రేక్షకుల మనసు దోచుకోవడానికి ఆయన సిద్ధమవుతున్నారు. న్యాయం కోసం యుద్ధం చేయనున్న వీరమల్లు, మే 9వ తేదీన థియేటర్లలో అడుగు పెట్టనున్నారు.

'హరి హర వీరమల్లు' చిత్రం మే 9న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. భారీ మరియు సోలో విడుదల కావడంతో.. ఇండియా, ఓవర్సీస్ అనే తేడా లేకుండా అన్ని చోట్లా ఈ చిత్రం సంచలన వసూళ్లు రాబడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. కరోనా మహమ్మారి మరియు పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం కారణంగా చిత్రీకరణ ఆలస్యమైనప్పటికీ.. చిత్ర దర్శకత్వ బాధ్యతలు తీసుకున్న ఎ.ఎం. జ్యోతి కృష్ణ, ఎక్కడా రాజీ పడకుండా వేగంగా 'హరి హర వీరమల్లు' సినిమాని పూర్తి చేస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' గీతాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి, లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్ లను రూపొందించారు. ప్రతిభ గల ఈ సాంకేతిక బృందం, ప్రేక్షకులకు వెండితెరపై మరపురాని అనుభూతిని అందించబోతోంది.

పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు ఈ చిత్రంలో భాగమయ్యారు. మొఘల్ చక్రవర్తిగా బాబీ డియోల్ నటిస్తున్నారు. యానిమల్, డాకు మహారాజ్ చిత్రాలతో ఆకట్టుకున్న బాబీ డియోల్.. ప్రతినాయక పాత్రలో మరోసారి తనదైన ముద్ర వేయనున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, జిషు సేన్‌గుప్తా కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## 'సంబరాల యేటిగట్టు' టీం సెలబ్రేట్స్ హెూలీ

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సంబరాల యేటిగట్టుతో తన కెరీర్‌ను న్యూ హిట్స్ కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. నూతన దర్శకుడు రోహిత్ కెపి దర్శకత్వం వహించిన ఈ యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్ లో సాయి దుర్ఘ తేజ్ నెవెర్ బిఫోర్ అవతార్‌లో కనిపించనున్నారు. బ్లాక్‌బస్టర్ హనుమాన్‌తో భారీ విజయం సాధించిన తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హెూలీ శుభ సందర్భంగా, మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇది మొత్తం టీం వారి ముఖాల్లో ఆనందంతో నిండినట్లు చూపిస్తుంది. సాయిధరమ్‌తేజ్ తన టీం ఉత్సాహపరిచేందుకు తన చేతిని పైకెత్తడం కనిపిస్తుంది. ఈ గెస్చర్ ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తుంది. ఇప్పటికే విడుదలైన కార్నేజ్ టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సంబరాల యేటిగట్టు చుట్టూ ఉన్న బజ్ నెక్స్‌ట్ లెవల్ కి చేరుకుంది. సంబరాల యేటిగట్టు షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ప్రస్తుతం టీం హైదరాబాద్‌లో ఒక పాటను చిత్రీకరిస్తోంది. భారీ బడ్జెట్‌తో సంబరాల యేటిగట్టు సాయి దుర్గ తేజ్‌కు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. ఈ ప్రతిష్టాత్మక వెంచర్‌లో అద్భుతమైన సాంకేతిక బృందం ఉంది. వెట్రి పళనిసామి సినిమాటోగ్రఫీ, బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, నవీన్ విజయ కృష్ణ ఎడిటింగ్, గాంధీ నడికుడికర్ ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 25, 2025న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా రిలీజ్ కానుంది.







## "కానిస్టేబుల్"లోని 'మేఘం కురిసింది" పాటను విడుదల

చిన్న చిత్రాలను కూడా ప్రేక్షకులు ఆదరించాలని మాజీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ లోని వెస్ట్ మారేడ్ పల్లి లోని తన కార్యాలయంలో జాగృతి మూవీ మేకర్స్ బ్యానర్ పై వరుణ్ సందేశ్, మధులిక జంటగా ఆర్యన్ సుభాన్ దర్శకత్వంలో బలగం జగదీష్ నిర్మించిన "కానిస్టేబుల్త్" చిత్రంలోని 'మేఘం కురిసింది... ' అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ పాత్ర ప్రధానమైనదని అన్నారు. పోలీసు శాఖలో కానిస్టేబుల్ విధి నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులు, కుటుంబ నేపథ్యం, సస్పెన్స్, థ్రిల్లర్ అంశాలతో నిర్మించిన ఈ చిత్రం విజయవంతం కావాలని, ప్రేక్షకుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. భారీ బడ్జెట్ తో నిర్మించే ఫ్యాన్ ఇండియా చిత్రాలలో కొన్ని మాత్రమే విజయవంతంగా ప్రదర్శించబడుతున్నాయని అన్నారు. సినీ పరిశ్రమలో తాము కూడా రాణించాలనే లక్ష్యంతో కొత్త నటీనటులు వస్తున్నారని, వారిని ప్రోత్సహించాలని అన్నారు. సందేశాత్మక చిత్రాలను తెలుగు ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని అన్నారు. దేశంలోనే హైదరాబాద్ నగరం సినీ హబ్ గా మారిందని చెప్పారు. చిత్ర నటీనటులు, యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీలీల సెట్ అవుద్దా...?



పెళ్లిసందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల మాస్ మహరాజ్ రవితేజ ధమాకాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత అమ్మడు వరుస సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే చేయడానికి అరడజను సినిమాల దాకా చేసినా అందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం తప్ప మిగతా సినిమాలన్నీ కూడా డిజప్పాయింట్ చేశాయి. కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. ప్రస్తుతం రవితేజతో మాస్ జాతర సినిమా చేస్తున్న శ్రీలీల నితిన్ రాబిన్ హుడ్ తో ఈ మంత్ ఎండ్ రాబోతుంది. ఈ సినిమాలతో పాటుగా అమ్మడు లేటెస్ట్ గా మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుతో పాటు హిందీలో కార్తీక్ ఆర్యన్ తో ఒక సినిమా చేస్తుంది అమ్మడు. కోలీవుడ్ లో కూడా శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో అవకాశం దక్కించుకుంది. వీటితో పాటు మళ్లీ తెలుగు స్టార్ ఛాన్స్ లు వరుస కడుతున్నాయి. ఈ సినిమాలతో మళ్లీ శ్రీలీల పుంజుకుంటుందని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ సినిమాలకు అడ్వాంటేజ్ అవుతుంది. ఆమె ఉంటే మ్యూజిక్ అదిరిపోతుంది. ఐతే శ్రీలీలతో కలిసి డ్యాన్స్ చేయాలంటే హీరోలు కాస్త కష్టపడాల్సి వస్తున్నా కూడా అమ్మడు మాత్రం తన ఫ్యాన్స్ ని అలరించేందుకు అదరగొట్టేస్తుంది. బోల్డ్ ట్రీట్ రాబిన్ హుడ్ వైబ్ చూస్తుంటే శ్రీలీల ఖాతాలో ఒక హిట్ పడేలా ఉంది. ఇక వీటితో పాటుగా పవర్ స్టార్ తో చేస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ ఉండనే ఉంది. సో అమ్మడు మళ్లీ తన స్టార్ మేనియా కొనసాగించాలని చూస్తుంది. శ్రీలీల తప్పకుండా మళ్లీ తిరిగి ఫాం లోకి వచ్చేలా ఉంది. స్టార్ సినిమాలే కాదు యువ హీరోల సినిమాలతో కూడా శ్రీలీల ఆకట్టుకుంటుంది. రాబిన్ హుడ్, మాస్ జాతర ఇలా టాలీవుడ్ లో మళ్లీ తన పంథా కొనసాగించాలని చూస్తుంది.

## "మంగపతి".. 'కోర్టు'లో నట విశ్వరూపం!

హీరో శివాజీ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిశీలించాల్సిన అవసరం లేదు. తెలుగులో అనేక సినిమాల్లో హీరోగా నటించిన ఆయన తర్వాత కాలంలో సినిమాలకు గ్యాప్ ఇచ్చారు. తర్వాత బిగ్ బాస్ లో ఆయన ఎంట్రీ ఆ తర్వాత ఆయన వ్యక్తిత్వం చూసి అనేకమంది ఈ జనరేషన్ కిడ్స్ కూడా ఆయనకు అభిమానులుగా మారిపోయారు. ఇక ఆ తర్వాత చ90స్ అనే వెబ్ సిరీస్ తో మరోసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చి చెరగని ముద్ర వేసుకున్నారు. అలాంటి శివాజీ తాజాగా నాని నిర్మాతగా రామ్ జగదీష్ అనే కొత్త కుర్రాడి దర్శకత్వంలో రూపొందించిన కోర్ట్ అనే సినిమాలో నటించాడు. ఈ సినిమాలో మంగపతి అనే పాత్రలో నటించాడు అనడం కంటే జీవించాడు అని చెప్పవచ్చు. స్క్రీన్ మీద శివాజీ కనపడిన ప్రతిసారి ఆయన నటన, ఆయన డైలాగ్ డెలివరీకి అభిమానులు ఫిదా అయిపోతున్నారు. అంతేకాక ఒక్కోసారి శివాజీ నటన చూసి చప్పట్లు చరుస్తూ అభినందిస్తున్నారు అంటే ఆయన ఆ పాత్రలో ఎంతగా ఒదిగిపోయాడో అర్థం చేసుకోవచ్చు. మనం రియాలిటీలో చూసిన కొన్ని పాత్రలకు ఆపాదించుకునేలా ఆ పాత్ర ఉండటంతో చాలామంది శివాజీ పాత్రకు కనెక్ట్ అయిపోతున్నారు. కేవలం ఆడియన్స్ మాత్రమే కాదు విశ్లేషకులు సైతం తమ రివ్యూస్ లో శివాజీ నటన గురించి ప్రస్తావిస్తున్నారు. సినిమాల్లో రీఎంట్రీ ఇవ్వడం అందరూ చేస్తూనే ఉంటారు కానీ ఇలాంటి ఒక సాలిడ్ పాత్రతో రీఎంట్రీ ఇవ్వడం శివాజీకే చెల్లిందేమో. ఇక ఈ పాత్ర దెబ్బతో శివాజీకి సెకండ్ ఇన్నింగ్స్ లో మరిన్ని పాత్రలు లభిస్తాయి అనడంలో ఎలాంటి



## హ్యాపీ బర్త్ డే టు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ గౌర హరి

పలు సూపర్ హిట్ చిత్రాలకు మ్యూజిక్ అందిస్తూ సక్సెస్ ఫుల్ మ్యూజిక్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్నారు గౌర హరి. ఆయన ఈరోజు తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయన మ్యూజిక్ కంపోజ్ చేసిన హనుమాన్ సినిమా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీగా ఘన విజయాన్ని అందుకుంది. పలు బాక్సాఫీస్ రికార్డులను క్రియేట్ చేసింది. ఈ సినిమాలో సాంగ్స్ ఛాట్ బస్టర్స్ అయ్యాయి. హనుమాన్ సక్సెస్ తర్వాత గౌర హరి పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తున్నారు. తేజ సజ్జ హీరోగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రూపొందిస్తున్న మిరాయి మూవీకి మ్యూజిక్ అందిస్తున్నారు గౌర హరి. ఈ సినిమా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా తెరకెక్కుతోంది. ఈ సినిమాతో పాటు మరో బాలీవుడ్ మూవీకి సంగీతాన్ని అందిస్తున్నారు గౌర హరి. ఈ ఇయర్ ఆయనకు స్పెషల్‌గా ఉండబోతోంది. ఈ టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ మరిన్ని క్రేజీ మూవీస్



చేసేందుకు రెడీ అవుతున్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144